REG. No. 757

శ్రీ

అభినవసరస్వతి

ఇది యొక మాస…

అష్టావధాని. జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 6 | 1914 డిశంబరు. | సంచిక 12

విషయములు.

1 రామేశ్వరశతావధాన సంధానము.
2 సూతసంహిత, కొప్పరాజు నరసింగయ్య.
3 శంతను రాజచరిత్ర, అన్నమరాజు రమణయ్య
4 స్వర్ణకార వ్యవహారము, పత్రికాధిపతి

VASU … RAJAHMUNDRY
NO 24-12-14

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 2 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur
and Published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధాన పోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

ఈనెలసొమ్ముచెల్లించిన చందాదారులు.

1 కలువలపల్లి రంగయ్యశాస్త్రిగారు, భాస్కరపంతులు, యేలూరు.

2 వాడుపునూరు విరోబగారు, చందంపేట,

గ్రంధస్వీకారము

1 విష్ణ్వాంపదశావతారస్తవము, 2 ఉత్తరరామచరితములను గ్రంధములు మాకార్యస్థానమలంకరించినవి. వీనిపై మాయభిప్రాయము ముందుఁదెలుపఁబడును.

విగ్రహారాధనము

ఇది గీరతములోని తృతీయభాగము. విగ్రహారాధనము కూడదనువారి దుర్వాదము నడఁచి ముఖ్యమని తేల్చును. జనవరి నెలాఖరులోగా కొనువారికి పోస్టేజితో రు 0-8-0. పిదప పోస్టేజితోసహా వెల రు 0-10-0.

వలయువారు:—

చళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు,

శతావధాని,

బందరు.

అనిప్రాసి తెప్పించుకొనవచ్చును.

అభినవసరస్వతి.

సంపుట 6. { జానువరి / ఆనంద సం॥ మార్గశిరమాసము. } సంచిక 12.

రామేశ్వర శతావధాని సంచారము

చదువరులారా!

ఈయన యెవరో కనిపెట్టితిరా? ప్రకృతపు ఘోరసంగ్రామమునకుఁ గారణభూతులగు సర్వియా యాష్ట్రియా పాలకులవలెఁ దిరుపతి వేంకటేశ్వరకవులకును జెల్లంకొండ రామారావుగారికిని జరిగిన పశ్యశబ్దవిషయిక పత్రికావాదమునకుఁ గారణభూతులగు ముష్టాళ జానకిరామయ్యగారు, వీరు తత్పశ్యశబ్దవిషయిక వివాదనాటకమారంభింపఁజేసి పరిత్యక్తస్వదేశులై యన్యదేశసంచరణమునకు దొరకొనిరి. సూత్రధారివేషధారణసమయమునకు వీరు మేఘసందేశము కాఁబోలు రామారావుగారివద్దఁ జదువుచుండిరి. అయినను నప్పటికే తిరుపతి వేంకటేశ్వరులకు నడపిన యుత్తరములలో నొకట శర్మశాస్త్రిబిరుదముఁ దగిలించుకొనిరి. అటుతర్వాత శలభాలభనప్రదర్శనపర్యంతము మరల వీరు రంగస్థలమునకు వచ్చినవారు కాక సూత్రధారిలక్షణముఁ సార్థకపఱచిరి. వీరు కొప్పరపువారివలె యశము నార్జించు నుద్దేశమున నాశుకవిత్వమారంభించి తదనుకూలవేషభాషాదులచే దంభసామ్రాజ్యమునకుఁ బట్టభద్రులై నాగరికతావిశేషము లెఱుంగక రసగ్రహణశక్తిలేక కేవల దేవబ్రాహ్మణభక్తివిశ్వాసములతో వర్తిలు నిజాముదేశస్థుల వెఱపించుటకు సాహసించిరి. ఇచ్చట వేదశాస్త్రశ్రోత్రియులు కొంతకలిగియున్నను నాంధ్రభాషాజ్ఞానము బొత్తిగా శూన్యమైయున్నది. ఇట్టియామాయిక దేశముం బ్రవేశించి యీశతావధానిగారు నడపినవృత్తమంతయు నాశ్చర్యకరమై కన్పడెడి. తమమాయామానుషవిగ్రహతం గ్రహించిన బుద్ధిమంతులు కొందఱున్నను నాంధ్రభాషాజ్ఞానశూన్యతం బరవంచనాపరాఙ్ముఖతచే మిన్నకున్న నవధానిగారు పూర్తిగాఁ దద్దేశవాసుల కనులలో, కారముఁజల్లి రాఁగలిగిరి. వీరు ధర్మవరగ్రామమున 18వందిపృచ్ఛకులఁ గూర్చుండఁబెట్టుకొనిచేసిన శతావధానపుఁ బ్రారంభమున

శా॥ శ్రీరాజీవదళాక్షు! భక్తజనసంసేవ్యప్రభావోదయా!
ఘోరంబైనభవత్కృపామహితు శాంతుంజేసిసన్నింపు ని
న్నానందమహాబ్ధిపుంఫలము చూచక్ ముందుగంగంటి మో
స్మేరాంకూరముఖాబ్జ! మ్రొక్కెదను లక్ష్మీనాథ! రక్షింపవే ॥

అని ధ్యానించిరఁట. ఇందుఁ బ్రభావముగాని ప్రభావోదయముగాని భక్తజనసంసేవ్యములైనట్లర్థము చెప్పవలె. అప్పుడు నిరూపములగు ప్రభావోదయములకు సేవ్యత్వ మప్రసిద్ధముగు. లేక ద్వంద్వముచేతనున్న వ్యంగ్యబోధకమును రసహీనమును క్లిష్టాన్వయమును గాని వసర్థము. "ఘోరంబైనభవత్కృపామహితు" అనచోటఁ

దోరంబైన కృపామహితుఁడని యన్వయింపవలెఁ గాని మహత్తైన కృపామహితునకుఁ దోరంబు విశేషణము కానేరదు. ఈతోరము కృపకు విశేషణముగాఁ గవి ప్రయోగించెఁ గాని కృపకును నిలుపక సమాసఘటితముచేసినందున నట్లన్వయము కాఁబోదు. ఇఁకఁ గృపామహితుఁడైన యెవరిని యద్విషయమున శాంతుఁజేసినాఁ డనవలెనో తెలిసికొనఁ గవియొద్దకేపోవలె. ఇకారాంతమగు సబ్ధిశబ్దమునకుఁ బుగాగమము రానేరదు గాన మహోబ్ధిపుంఫలమనుట యప్రశస్తము. ఇట్టిఘటము ముందు గాఁగంటిమని ప్రస్తుతి ప్రాగ్ధ్యము నిరూపింపకయేవదలుట యజ్ఞానవిలసితము.
తరువాత

శా॥ ధర్మాధర్మవిచక్షణత్వమున మోదంబొంగ గాసత్యమే
మర్మంబించుకలేక బ్రోచెదవు సంభావింప గాతద్దయున్
కర్మశ్రేణులనజ్ఞులందయను శిక్షంబొప్పభావించి యీ
ధర్మాగస్థుల బ్రోవరా నృహరి! బోధవ్యం బవశ్యంబుగన్!

ఇత్యాదులు చెప్పినఁట. వెఱ్ఱివానిమాటలయందుఁబోలె వీనియందలి యర్థము దురవగాహము గావున నేతాదృక్పద్యముల విమర్శించు టనవసరము. కాని పండిత శౌండమన్యతా సూచకములగు వారిప్రగల్భముల నొకటిరెండు నూసివిడిచెద.

సీ॥ తద్దయులైనట్టి విద్వాంసకాండంబుచే ప్రమోక్కించినావు సమ్మదముతోడ
మెదకుసీమాదినిర్వ్యదియోజనావని నే జయధ్వజము స్థాపించినావు

నిజము - ఈయనకు ప్రమోక్కినది విద్వాంసకాండమే కాని విద్వత్కాండము కాదు. ఆవిద్వాంసకాండ మెక్కడిదనుకొంటిరో వంధ్యాసూనునకుఁ దోఁడబుట్టినది. శతావధానిగారూ! మెదకుసీమ నిర్వ్యదియోజనముల స్థాపించినదికా మీయంబ జయధ్వజము. దెప్యాల నాగసింగి ధర్మపురములలో నేకాదూ? అం దేవిద్వాంసులు మీకు ప్రమోక్కినారు? సిద్దిపేటలో క్షమాపణకోరినది మఱచితిరా? మీపాండిత్యమునకే జయధ్వజమెత్తిన విద్వాంసకాండము ప్రమొక్కను మెదకుసీమను విద్వాంసులు లేరనుకొనకుఁడు.

సమస్య- వ్యాఘ్రముఁ బుంబోఁడఁగంటి నేఁటికిదిగో వారాశితీరంబునన్

శా॥ శీఘ్రంబించుకలేదు, నిద్రదంకన్నైచేట్పాటుచేసూర్పు వి
ద్యాఘ్రాణంబును సేయవెప్పుడును మోదంబారగా లెమ్ము మే
యగ్ఘ్యంబెత్తగబోవగన్ వలయు స్నానాగ్ధంబు ధ్యాంతేణ క॥ వ్యా॥

ఇట్లు సమస్యాపూరణచేయువారలేనా జయధ్వజమెత్తుట. శ్లో॥ అపశబ్దాన్ ప్రయుంజానో రౌరవం నరకం వ్రజేత్" అను న్యాయముంగ్రహించి మీరలింకను విద్యసాధించి కవిత్వమునకు దిగుటమంచిది.

సంగా రామకృష్ణశాస్త్రి.
మెదక్ తాలూకా, దరిపల్లి.

తే॥ ఇంక నేలబహూక్తి నిశ్శంక భక్తి
గణముఁ బూజింప భోగమోక్షములుగలవు
మీరలింతట శివభక్తవారములను
బ్రీతిఁ బూజింపుఁ"డని చెప్పె సూతుఁడంత॥ 155
శా॥ ఆమాటల్విని శౌనకాదులపు డార్యాధీశుసద్భక్తులన్
వేమాఱుల్ భజియించి మ్రొక్కులిడఁగా విశ్వేశుడున్ భక్తులన్
క్షేమంబొల్పుటఁ దాఁ బ్రసన్నుఁడగుచున్ జెంపొందునాట్యంబును
ద్దామప్రౌఢిమఁ జేసె సన్మునులు నేత్రానందమై చూడఁగన్॥ 156
తే॥ అంబికాధీశుఁ డఖిలేశుఁ డాత్మమయుఁడు
సేయునృత్యంబుగని మునిశ్రేణులపుడు
పరవశత్వంబునొంది పరమునఁ డాత్మ
ఘనచిదంబరవీథిలోఁ గలసిమెలసె॥ 157

— ముక్తిసాధనము —

వ॥ అంత నైమిశీయమునీంద్రులు సూతునకిట్లనిరి. 158
తే॥ "జ్ఞానమునఁ బూజసేసినఁగాని ముక్తి
గలుగ దాముక్తి జ్ఞానైకకారణముగఁ
దోఁచుఁ గారణ మింకొకండు దోఁచునేని
తెలియఁజేయుము మాకు సందేహముడిగి॥ 159

వ॥ మఱియుఁ గొందఱు కేవలజ్ఞానంబును దానంబును వ్రతంబును యజ్ఞంబును దపంబును నాశ్రమచతుష్టయంబును స్వాధ్యాయంబును మహేశ్వరస్థానంబులగు మహాక్షేత్రంబులు ననేకక్రియాకాండంబులును దమతమ మతానుకూలంబుగా ముక్తిసాధనంబులని వచింతురు, ఇంక సర్వజంతు సులభంబును సద్యోముక్తిదంబును నగు సాధనంబు మాకెఱిఁగింపు"మనిన సూతుండిట్లనియె, 160
తే॥ వినుఁడునామాటమునులార! విశ్వసించి
మున్ను నారాయణునకును మ్రొక్కివ్యాసుఁ

డడిగెనీరీతి నద్దేవుఁ డబ్జసూతి
వ్యాసుఁ డమరులు లక్ష్మిత న్నరసి కొలువ॥ 161

సీ॥ కైలాసమున కేగి కరకంఠుశివుని భ
వానీశు హరుఁ జతుర్వర్గఫలదు
నీశుల కెల్లనునీశుఁ దేజోమూర్తిఁ
బతుల కెల్లనుమహాపతిని బరముఁ
బరమేశు స్మృతిమాత్రఫలదు దేవాధీశు
సానందు సత్యవిజ్ఞానమయుని
సంపూర్ణు సాక్షిని శంకరుఁ బొడఁగాంచి
ప్రణమిల్లి సద్భక్తిపరవశముగ
నడిగెనీరీతి లోకహితార్థముగను
దానివిని సర్వభూతహితంబుసేయు
హరుఁడు సర్వజ్ఞుఁ డిట్లని యానతిచ్చె
మఘువిరోధికి మధుసుధామధురఫణితి॥ 162

తే॥ "జలజలోచన! వైకుంఠ! సాధుసాధు
పరమమద్భుతమైనట్టి ప్రశ్నమొకటి
యడిగితివినీవు లోకహితార్థముగను
మున్ను జగదంబయడిగెను నన్ను నిట్లు॥ 163

క॥ అదినీకు దెలియఁజెప్పెద। విదితంబగుఁబద్మనాభ! విను, వేదశిఖా।
భ్యుదితజ్ఞానమె మోక్షాస్పదమగుసాధనముగాఁగసమ్మతిఁదలఁతుర్॥

వ॥ అట్టి పరమశివజ్ఞానం బనేకజన్మసంసిద్ధిగలిగి శ్రౌతస్మార్తానువర్తులగు విగతదోషులకు మత్ప్రసాదానుకూలంబున సిద్ధించు, నిర్వృతధర్మనిష్ఠుండగు బ్రాహ్మణుండు జ్ఞానాభ్యాసంబునకు ముఖ్యాధికారియగు, అన్యులగు రాజన్యవైశ్యులకుఁ దారతమ్యంబుగా జ్ఞానాభ్యాసాధికారంబుగలుగు, ద్విజస్త్రీలకు వేదసంబంధజ్ఞానాభ్యాసాధికారంబుగలుగు,కొందఱువిద్వాంసులు స్త్రీలకు శూద్రులకు సమానాధికా

రంబువచింతురు,శుశ్రూషావంతులగు శూద్రులకుఁ బురాణంబులవల
ననే జ్ఞానాధికారంబుగలుగు, ఇంక సకలవర్ణంబులకు నితరభాషావిశే
షంబులఁ దత్తత్కాలంబుల జ్ఞానాధికారంబుగలుగు,వైకుంఠా!యీ
జన్మంబునందు సాధనాభ్యాసంబులు లేకయే విజ్ఞానసిద్ధిగలవారలు
పూర్వజన్మంబునఁ బెద్దలచేత ననేకవిధంబుల బోధింపఁబడినవారు,అట్టి
ముఖ్యాధికారులకుఁ బ్రతిబంధరహితంబైన జ్ఞానంబు సిద్ధించు,దాన
నీజన్మంబుననంద ముక్తిగల్గు,ఇట్లు జన్మాంతసంస్కారంబు లేనివారల
కీజన్మంబున విజ్ఞానపూర్వపుణ్యావశంబున జనించెనేని సప్రతిబంధకంబై
జన్మాంతరంబులఁ బ్రతిబంధక్షయంబై ముక్తినిచ్చు,విశుద్ధాత్మునకు
విశుద్ధజ్ఞానంబే జనించు,అట్లుగావున సకలమానవులకు మోక్షం బయ
త్నంబుగా సిద్ధింపదు,అయిన నీజన్మంబునందే యప్రయత్నంబుగా
ముక్తిగల్గునుపాయంబు జగద్ధితంబుగా నుపదేశించెద, లోకంబున
భుక్తిముక్తిప్రదంబులగు విశిష్టస్థానంబులుగలవు, అందుభక్తిజ్ఞానసహి
తంబుగా నివాసంబుసేయవలయు,అదెట్లనిన, 165

క॥ వారాణాసి ముక్తిశ్రీ। కారణ మం దొడలువిడువఁగలజీవులకున్
దారకమంత్రజ్ఞానం। బారయ నేఁ దెల్పువాఁడ నత్యంతదయన్॥166

క॥ దక్షిణకైలాసాఖ్యము। ప్రక్షీణాఘంబు,దాఁనిపజ్జ నిలింపా
ధ్యక్షాశ్రయమై యొకనది। వీక్షింపసువర్ణముఖరి వెలయు ముకుందా!

ఉ॥ ఆనదినిర్మలాంబువులయందువసించు సమస్తలోకస
న్మానితతీర్థకోటి,యనుమానము లేదు రమేశ! మాఘమం
దైన మఖర్క్షదర్శల మహావ్యతిపాత్తులయందు దానమున్
బూనియొనర్చి నన్ను సురపూజితుఁ దద్గిరనాథు శంకరున్
మానకపూజసేయఁగలమర్త్యుఁడు ముక్తినిగాంచు మాధవా! ॥168

క॥ దక్షిణకైలాశేశ్వరు। నక్షీణకృపాఢ్యు నన్ను ననుదినమందున్
వీక్షించిభుజించుచునరుఁ। డక్షీణతనున్న జ్ఞాన మబ్బు ముకుందా! ॥

తే॥ వ్యాఘ్రపురమున శివుఁజూచి యనుదినంబు
వినతులొనరించి భుజియించు విమలచరితుఁ
డొక్క వత్సరమరుగఁగా నక్కజముగ
శౌరి! ముక్తినిగాంచు సందేహమేల ॥ 170

సీ॥ వృద్ధాచలమ్మున వెస భక్తియుక్తిచే
వత్సరద్వయము నివాసముగను
వసియించి తన్మహావసథవాసు మహేశు
సప్రదక్షిణముగాఁ జాఁగి మ్రొక్కఁ
గని వానికి ముక్తి నిత్యమైసిద్ధించు
నప్రయత్నంబుగా ననఘులార!
ధర విశిష్టస్థాననిరతుఁడౌ వానికి
బంధకృత్సంసారభయము లేదు
గావునను జన్మసంసారకలుషహారణ
కరణపరిణత నైర్మల్యసరణియైన
యొక విశుద్ధమహాస్థలి నుండవలయు
మోక్షమంద మపేక్షించు విచక్షణుండు"॥ 171

తే॥ అను మహాదేవువాక్యంబు లాలకించి
హరియు నజు దేవతల లక్ష్మి వ్యాసమునిఁ
గూడి పరమేశునకు మ్రొక్కి వేడుకలర
విధిని సురలను వ్యాసుని విడిచి యంత॥ 172

క॥ తానొక్కఁడె సురమునిసన్మానితముసుపంచయోజనాయామంబున్
మానక యోజనవిస్తృతమైనమహాకాళహస్తి కరిగెన్ భక్తిన్॥

తే॥ అజుఁడు వాణియు శక్రుండు నమరవరులు
గజము నాగంబు నసురులు ఖేచరమునులు
పూజచేసిరి సద్భక్తి భుక్తిముక్తి
దాయియగు యామ్యకైలాసధరమునందు॥ 174

తే॥ అందె విష్ణుండు లక్ష్మితో నభవుఁగొలిచె
నజుఁడు వాణితోఁ జేరె వృద్ధాచలంబు
వ్యాసుఁడరిగెను శ్రీ వారణాశిపురికి
వ్యాఘ్రపురిఁ జేరి రమరులు బ్రాహ్మణులును॥ 175

ఉ॥ కొందరుమౌనిపుంగవు లకుంఠిత పూర్వతపోబలంబునన్
జెందిరి భుక్తిముక్తులకుఁ జేరికయై శివనాట్యవిక్రియా
స్పందదమైన వ్యాఘ్రపురి వ్యాసవచస్స్థితి శ్రద్ధగల్గినే
నొందితిఁ గాశిహాస్తి యటనుండితి వత్సరమాత్రమొంతయున్॥ 176

తే॥ అటులఁ వృద్ధాచలంబున నధివసించి
పుండరీకపురంబునఁ బొసఁగనిలిచి
కాశికరిగి విజ్ఞానవారాశినగుచు
ముక్తిగాంచితి నో మునిముఖ్యులార!॥ 177

క॥ మీరలు శ్రద్ధాయుక్తిని। వారక యిట్టిట్టియెడల వర్తింపఁదగున్
గోరికమైమును మునులిటు।లారసివర్తించి బంధ మడఁచిరికాదే"॥

— కాలపరిణామ తదనవచ్ఛిన్న స్వరూపకథనము —

వ॥ అనిన రోమహర్షణికి మహర్షులిట్లనిరి. 179

తే॥ "కాలవేదులచేత నికాలసంఖ్య
యెట్లుచెప్పంగఁబడునో తానిట్లు కాల
వశమునొందనివాఁడు నెవ్వండుగలఁడొ
తెలియఁగాఁ జెప్పుమా సూత! ధీసమేత"?॥ 180

వ॥ అనిన సూతుండిట్లనియె. 181

సీ॥ "కాలసంఖ్యవచింపఁగా నా కశక్యంబు
జన్మకోటులకైన సంయములకు
దివిజులకును దేవదేవేశుఁడైనట్టి
యంబికాపతికైన నలవియగునె

యైన సంగ్రహముగా నదిమీకుఁ గరుణచేఁ
దెల్పెద వినుఁడు సందేహముడిగి
తనరంగ నిమిత్తాష్టదశకంబు కాష్టయౌ
నది ముప్పదైనఁ దా నగుఁ గళాఖ్య
యదియు ముప్పదియైనఁ దా నగు ముహూర్త
మదియుఁ బన్నెండు పగలును యామినియును
బదియునైదహర్నిశములు పక్షమగును
బక్షములు రెండు మాసమౌఁ బ్రాజ్ఞులార!॥ 182

వ॥ మఱియు నమ్మాసంబులు పదియురెండైన వత్సరంబగు, అందు షణ్మాసంబుల కయనసంజ్ఞికంబరగిన దక్షిణోత్తరాయణంబులు దేవతలకు రాత్రియుం బగలగు, మనుష్యులకుంబలెఁ బక్షమాసాయనాబ్దంబులు క్రమంబుగా దేవతలకుం బ్రవర్తింపుచుండు, దేవమానంబున ద్వాదశవర్షసహస్రంబైన జతుర్యుగంబులగు, అందుఁ గృతయుగంబు నాలుగువేలును దా సంధ్యాసంధ్యాంశం బెనమన్నూఱును త్రేతాయుగంబు మూఁడువేలును సంధ్యాసంధ్యాంశం బాఱునూఱులును ద్వాపరంబు రెండువేలును సంధ్యాసంధ్యాంశంబు నన్నూఱును గలియుగంబు వేయి సంధ్యాసంధ్యాంశం బిన్నూఱునుగూడ ద్వాదశ సహస్రవర్షంబులు యుగచతుష్టయంబగు, ఏకసప్తతి దివ్యయుగంబులు మన్వంతరంబగు,అట్టిమన్వంతరంబులు పదునాల్గు బ్రహ్మకు దినకల్పంబగు,అంతియె ప్రమాణంబు రాత్రియగు, అట్టిదివారాత్రంబులు మున్నూటఱువదియైన నొక్కవర్షంబు,అట్టివర్షశతంబు పరాంతంబగు,అంత బ్రహ్మ యంతంబునొందు,అప్పుడీవిశ్వంబు మాయం బ్రవేశించు,ఇంకవిష్ణుండును రుద్రుండును నీక్రమంబున స్వమానాగత స్వప్రళయంబుల విలయంబునొంది ప్రకృతిఁగలియుదురు, ఇట్లు బ్రహ్మవిష్ణురుద్రశరీరంబు లనేకంబు లనేకకల్పంబుల స్వస్వకారణంబుల

విలయంబునొందుచుండు, మాయయుఁ బ్రళయకాలంబున సర్వబోధ సదానందుండును బ్రహ్మరుద్రాదిసంజ్ఞికుండును బరబ్రహ్మంబును నగు నాపరమేశ్వరునందు నభేదస్థితివహించు, అచ్చోటికారణం బత్యంతదుర్గమంబగు, తెలివిలేకుండుట మాయయును నాత్మతత్త్వతిరస్కారకరణంబునఁ దమంబును విద్యాన్యత్వంబున నవిద్యయు నజ్ఞానకారణత్వంబున మోహంబును నద్వైతలక్షణ్యాదృష్టిచే మసంబును గార్యనిష్పత్తిహేతుత్వంబునఁ గారణంబును గార్యంబునుంబోలె వ్యక్తంబుగాకుండుట నవ్యక్తంబును నగు నమ్మహేశ్వరసంబంధినియగు పరాశక్తికిఁ బరాత్మునకున్నట్లు స్వాతంత్ర్యంబు లేదు, ఇట్టిపరాశక్తిచేత దేవదేవుండును బరమాత్ముండును నగు శివున కీ కాలంబుదయించె, సర్వజంతువు లేతత్కాలవశంగతులగుదురు, ఇక్కాలంబున సర్వజంతుజాతంబు లీనంబగు, కాలం బెందును లీనంబుగాదు, కాలంబును మాయయును దత్కార్యంబును శివునిచేత నావృతంబై యుండు, శివుండు కాలావచ్ఛిన్నుండగు, సత్యంబు మాయతోడంగూడి శివునియందు లీనంబగు, సత్యస్వభావుండగుట శివుండు విలయంబునొందఁడు, భూతభవిష్యద్వర్తమానవస్తుసంతానంబున కవచ్ఛిన్నుండగు శివుండు కారణంబై యుండు, "ఇమ్మహాదేవ ప్రసాదంబునఁ గల్పితంబై బ్రహ్మవిష్ణ్వాదికంబైన జగంబు తదధీనంబై యుండు" నని శాశ్వతమైన శ్రుతి పల్కు -- అసంఖ్యులగు బ్రహ్మవిష్ణురుద్రేంద్రాద్యమరులు విలయంబునొందుదురు. శివుండొక్కండే బ్రహ్మవిష్ణురుద్రాత్మకుండై సృష్టిస్థిత్యంత కల్పనలచే విజృంభించుచుండు, రజోగుణచ్ఛన్నుఁడై తద్గుణంబవలంబించి విధి జగత్సృష్టివిధ యొనర్చు, తమోగుణచ్ఛన్నుండై సత్త్వగుణంబవలంబించి విష్ణుండు జగద్రక్షణుండగు, సత్త్వగుణచ్ఛన్నుండై తమోగుణంబవలంబించి రుద్రుండు జగత్సంహారణాక్షుద్రుండగు, బ్రహ్మవిష్ణురుద్రులకు గుణభేదంబువలనఁ బ్రత్యేకంబును గొన్ని రజోగుణోద్రేకంబులును గొన్ని సత్త్వగుణో

ద్రేకంబులును గొన్ని తమోగుణోద్రేకంబులును నగు మూర్తులనం
తంబులు పరస్పరోపజీవ్యంబులై ప్రకాశింపుచుండు, సర్వమూర్తులందు
సత్త్వాదిలక్షణుండగుశివుండు ప్రత్యగాత్మభావంబున వసించు, అద్దేవు
నహంప్రత్యయవ్యాజంబున సర్వజంతువు లెఱుంగుదురు, కాని మాయా
వశంబున శివరూపంబుగా నెఱుంగలేరు. శివప్రసాదంబుగలిగిన వేదో
దితమైన యాత్మవిద్యచే బహుజన్మాంతంబునఁ దజ్జ్ఞులా శివస్వరూ
పంబు నెఱుంగుదురు. ప్రసాదహీనులైనఁ బాపిష్ఠులై మాయామోహి
తులై జన్మనాశపీడితులై జనంబులా పరమేశ్వరు నెఱుంగలేరు. ఈ
మూర్తిత్రయంబునం దేయేమూర్తి నాశ్రయించి బ్రహ్మభావననారా
ధింతురు. వారల దఱి తన్మూర్తిద్వారంబుగాఁ గ్రమంబున శివు నెఱుం
గుదురు. అందు రుద్రమూర్తి నారాధించినఁ దత్ప్రసాదంబునఁ గ్రమ
వర్జితులై సర్వగతుండగుశివు నయత్నంబుగా నెఱుంగుదురు. నిర్మలా
దర్శంబున ముఖంబునుంబోలె సర్వరుద్రమూర్తులయందు శివుం డత్యం
తంబుగాఁ బ్రకాశించు. ఇతరమూర్తులయందుఁ దారతమ్యంబుగాఁ బ్రకా
శింపుచుండు. కొన్ని కొన్ని శ్రుతివాక్యంబులు బ్రహ్మవిష్ణురుద్రసూర్యా
గ్నిమూర్తులఁ బ్రత్యేకంబుగాఁ బరిపాలింపుచుండు. మఱియును 183

తే॥ పదిపురాణంబు లీశ్వరుఁ బ్రస్తుతించు
నాల్గు హరినుతించును, రెండు నలినభవుని
బల్కు నొక్కటి పావకు, పద్మమిత్రు
నొకటి చెప్పుఁ బురాణంబు లకలుషముగ॥ 184

వ॥ ఇట్లుసర్వమూర్తిస్థితుండయ్యు మూర్తిద్వారంబుగాఁ బ్రతి
పాద్యుండై సత్త్వాదిలక్షణుండై బ్రహ్మవిష్ణుమహేశ్వరోపాస్యుండైన
శివుండు సాక్షాన్మోచకుండనం బరఁగు. అర్థుల కర్థంబును నాత్మవిదుల
కాత్మయు నగు నమ్మహేశ్వరునందు మాయావశంబునఁ బ్రతికల్పంబును
జగంబు సృష్టిస్థితిలయంబులొందుచుండు. సర్వాంతర్యామియగు నమ్మ
హేశ్వరునందు యథాపూర్వకంబుగా బ్రహ్మవిష్ణ్వాదులుజనియించి

విలయంబు నొందుదురు. అట్టిపరమేశ్వరుఁ డంబికాసహితుండును నీల
కంఠుండును త్రిలోచనుండును జంద్రార్ధశేఖరుండును నై వ్యాఘ్రపుర
వారాణసి వృద్ధాచల సోమనాథ వేదారణ్య త్ర్యంబక కేదార శ్రీ దక్షిణ
కైలాసాది మహాస్థానంబుల ముక్తికాంక్షులైన భక్తులచే సురగణంబు
లచే నుపాస్యుండై నిత్యసన్నిహితుండై యుండు. "ఇట్టిశివుండుదక్క
సంసారమగ్నుల కుపాస్యుండగు మోక్షదుండు వేఱొక్కఁడు లేఁ"డని
శాశ్వతయగు శ్రుతి వల్కుఁగావున మీకును గాలపాశవినాశంబునకై
శంకరుండును శశిశేఖరుండును నగు పరమేశుండే యుపాస్యుండును
శ్రోతవ్యుండును మంతవ్యుండును"నని సూతుండు బోధించిన నైమిశా
రణ్యవాసులు శివుండే కాలానవచ్ఛిన్నుండని యెఱింగి నిజహృదయ
కమలకర్ణికాంతరంబునఁ బూజింపుచుండి రెంతయు. 185

హరి వరాహరూపంబున భూమినుద్ధరించుట

తే॥ సూతుఁబూజించి నైమిశఖ్యాతమునులు
"మున్ను జలరాశిలోపల మునిఁగినట్టి
పుడమి నేలీలఁ బైకెత్తెఁ బుండరీక
నయనుఁ డిది చెప్పు"మనరి సానందులగుచు॥ 186

వ॥ అనిన సూతుండిట్లనియె॥ 187

సీ॥ "విలయంబునందు నీవిశ్వంబు జలరాశిఁ
గలయనేకార్ణవజలములందు
సాహస్రపాదశీర్షాక్షుఁడౌ విష్ణుండు
శయనించి జలములే స్థానమగుట
నారాయణుండను పేరుగాంచి మహేశు
శివుఁ బరబ్రహ్మంబుఁ జిన్మయాత్ముఁ
గారణుఁ గృష్ణపింగళు నూర్ధ్వరేతస్కు
సత్యు విరూపాక్షుఁ జంద్రమౌళి

ధ్యాన మొనరించి యద్దేవు సూనితాజ్ఞ
ధరణిఁ బైకెత్తె వారాహతనువుఁ దాల్చి
లలితదంష్ట్రాగ్రమున రసాతలముఁ జొచ్చెఁ
దనుమహాబలస్ఫూర్తి చిత్రంబుగాఁగ॥ 188

కం॥ యజ్ఞవరాహుని విష్ణుని। దజ్ఞుని బ్రహ్మర్షిసిద్ధతతులు మహాహ్లాద్య
త్ప్రజ్ఞు జనుల్లోకస్థులు। విజ్ఞానదుఁ బొగడిరపుడు వివిధస్తుతులన్॥ 189

వ॥ "దేవదేవ! ఆదిభూత! పురాణపురుష! పరమాత్మరూప! జరామరణామయవిహీనా! పరాత్మా! బ్రాహ్మణపతి! జగత్పతి! లోకరూప! శంఖచక్రగదాపద్మపాణి! విష్ణురూప! విరాడాదిరూప! శ్రీభూపతి! విశ్వాధిరూప! జాగ్రదాదిరూప! అవస్థాసాక్షి! అవస్థారహిత! తురీయ! తురీయాతీత! విసుద్ధ! ఓంకారరూప! శివ! శివప్రవ! విజ్ఞాననిధి! జగద్యోని! నిత్యముక్త! వాఙ్మనోదూర! ఆకాశాదిప్రపంచరూప! శంకర! మాయారూప! సత్తామాత్ర! జనార్దన! భాసైకసాక్షి! వాసుదేవ! ఆదివ్యూహాత్మకా! దశావతార! యోగమూర్తి! కర్మస్వరూప! జ్ఞానరూప! గుణత్రయాత్మక! సగుణనిర్గుణరూప! అద్భుతసురేశ్వర! శివప్రాప్త్యైకహేతుక! సోమార్కానలనక్షత్రరూప! యజ్ఞధర! పద్మనాభా! శార్ఙ్గపాణి! సంసారతాపహారణ! శ్రౌతస్మార్తజనశీఘ్రముక్తిద! అన్యజనసంసారప్రద! అవ్యయ! అసురహారి! క్షీరోదశాయి! వైకుంఠదాయి! రాగాభిభూతజనవైరాగ్యదాయక!" అని యనేక నామంబుల బ్రహ్మర్షిసిద్ధసంఘంబులు స్తోత్రంబులు చేసిన వారలకుం బ్రసన్నుండై భూమి యథాపూర్వంబుగా నునిచి వారాహమూర్తి యగు విష్ణుండు తద్రూపంబు విడిచి తా బ్రహ్మస్వరూపుండయ్యె, ఆ బ్రహ్మయు, శివాజ్ఞ బూర్వసృష్టి చేయుచుండె" నని సూతుండు చెప్పిన నైమిశీయులమ్మహాత్ము ననేకవిధంబులం బూజించి యిట్లనిరి॥ 190

—బ్రహ్మసృష్టి కథనము.—

ఉ॥ "స్థావరజంగమాత్మకము సర్వజగంబు విధాత సృష్టి దా
నేవిధిఁ జేసెనో" యన మునీంద్రులకిట్లనిపల్కె సూతుఁ డి
చ్ఛావశుఁడైన ధాతకును శంకరునాజ్ఞఁ దనంత సృష్టిక
ల్పావళులందు మున్నయినయట్టుల సయ్యె విచిత్రవైఖరిన్॥ 191

తే॥ తగ మహాదేవునాజ్ఞచేఁ దమము మోహ
మును మహామోహ తామిస్రములు మహాంధ
కార మను పంచసృష్టి యాకమలగర్భు
వలనఁగలిగెఁ దమోమాయాకలితమగుచు॥ 192

తే॥ మఱియుఁ బశు దేవ రాజస మానవంబు
లనఁగ భూతాదిసృష్టిచే నైదువిధము
లగుచుఁ జెలువొందెఁ బరమేశ్వరాజ్ఞచేతఁ
గమలసంభవు సంకల్పకలనవలన॥ 193

వ॥ ఇదియు, బ్రథమసర్గంబగు, మఱియు మహత్తును దన్మాత్ర లును ద్వితీయసర్గంబగు షోడశవికారంబులు తృతీయసర్గంబనంబడు. ఈమూడును బ్రాకృతసృష్టియనంబడియె. నాలవదగు స్థావరసృష్టి ముఖ్యయనంబడు. పంచమంబగు పశ్వాదిసృష్టి తిర్యక్స్రోతంబనంబడు, ఆఱవది దేవసర్గంబగు, సప్తమం బర్వాక్స్రోతసృష్టియగు, అష్టమంబు భూత ప్రేతాదిసంజ్ఞితంబు నవమంబు కౌమారసృష్టియగు, ఇట్లు ప్రాకృత వైకృతభేదంబులఁ దొమ్మిదివిధంబులయ్యె, వీనియవాంతరంబులు చెప్ప నశక్యంబులు, సృష్టిముందఱఁ బ్రజాపతి యాత్మసమానుల సనకాదులఁ బుట్టించె,వారలు శివధ్యానైకతత్పరులై సృష్టివాంఛారహితులైరి, బ్రహ్మయు శివమాయామోహితుండై సృష్టితత్పరుఁడైన విష్ణుం డవ్వి రించి ననేకవిధంబుల బోధించిన నవ్విధియు మధువిరోధంగూర్చి కోపంబు సేసి యం దేమియుఁ బాడకట్టకున్న నశ్రుపూర్ణాకులేక్షణుండైన విధా

తమ శివుండు దయాళుండై బుద్ధియొసంగె, అంతఁ బరమేశ్వరుఁగూర్చి తపంబు జేసె, అవ్విధికి భ్రూఘ్రాణమధ్యంబున నది ముక్తాభిధంబగు స్వకీయదేశంబునందుండి త్రిమూర్త్యంతర్గతుండైన శివుం డర్ధనారీశ్వరాకృతిం బ్రసన్నుండైన నాశంకరుఁ దేజోరాశి నుమాపతి సర్వజ్ఞు సర్వకారణు నీలలోహితు ననేకవిధంబుల స్తోత్రంబులు సేసి "దేవా! నీవే సర్గం బొనర్పు"మనిన నద్దేవుం డాత్మసమానుల నింద్రులం బుట్టించె. అవ్విరించియు "జరామృత్యువశులగు ప్రజలఁ బుట్టింపు"మనిన "నేను దుఃఖాబ్ధిమగ్నులగుజీవుల గురుమూర్తిస్వరూపుండనై జ్ఞానోపదేశంబున నుద్ధరించెద, నీవే దుఃఖాఢ్యులగు ప్రజలఁ బుట్టింపు"మని చెప్పి యాభగవంతుం డంతర్హితుండయ్యె, అంత విరించి పరమకల్యాణులగు రుద్రుల నివారించి తానె సృష్టికార్యోన్ముఖుండై శబ్దాది మాత్రాస్వరూపంబులగు భూతంబులఁ బంచీకృతంబులుగాఁ జేసి సూక్ష్మస్థూలంబులుగా విభజించి వాని వలనఁ బర్వతనదీసముద్రవృక్షాదులను గలాదియుగపర్యంతంబగుకాలంబును సకలంబునుం బుట్టించి మఱియు సృష్టిసాధనంబుగా నేత్రంబుల మరీచిని హృదయంబున భృగువును శిరంబున నంగిరసు నుదానంబునఁ బులస్త్యుని వ్యానంబునఁ బులహుని నపానంబునఁ గ్రతువును బ్రాణంబున దక్షుని శ్రోత్రంబునం దత్రిని సమానంబున వసిష్ఠుని సంకల్పంబున ధర్ముని సృష్టిసాధనంబుగాఁ బుట్టించి వీరలం గూడి మానవదేహం బు ధరియించి యంత నజుండు తనజఘనంబున నసురులఁ బుట్టించి యాదేహంబు విడిచిన నది మనుష్యులకు రాత్రిరూపంబయ్యె, మఱియు విధాత నిజముఖంబున దేవతల సత్త్వగుణవిజృంభితులఁ బుట్టించి యాదేహంబు విడిచిన నదియు మానవులకు శుభప్రదంబైన దినంబయ్యె, మఱియు భగవంతుండైనయజుండు శివాజ్ఞావశంబున సత్త్వసంయుక్తంబైన శరీరం బంగీకరించి పితరులం బుట్టించి యాదేహంబు విడిచిన నదియు సంధ్యారూపంబయ్యె, రజోరూపంబగు బ్రహ్మవిగ్రహంబువలన మానవులు జనించిరి, తద్యుక్తంబైనతద్దేహంబు జ్యోత్స్నారూపంబయ్యె, అంత రజోరూపం

బైన దేహాంతరంబున క్షుత్పిపాసాభిభూతులగు రాక్షసులఁ బన్నగుల బలాన్వితులగు భూతగంధర్వాదులం బుట్టించి దేహాంతరగతుండై గర్ద భాశ్వమాతంగాదులం బక్షివితానంబులం బుట్టించి యుద్గాత్రంబును బుతంబును ద్రివృత్సోమరథంతరంబులను నగ్నిష్టోమాదిసకలంబును సాంగంబుగా నిర్మించి వేదశబ్దంబువలన వీనికి నామంబులు నిర్ణయించె, ఇట్టి సృష్టికారణంబు మున్ను విరించిచేఁ బంచీకృతంబైన భూతపంచకం బని బ్రహ్మవాదులు వచింతురు, ఇట్లు శివాజ్ఞావశంబున స్వప్నసమంబగు విశ్వంబు నిర్మించి విధి యప్పుడు తమోరూపంబు ప్రవేశించె" నని చెప్పి నైమిశీయమునిమునివ్రాతంబున కిట్లనియె॥ 194

—♦ హిరణ్యగర్భాదివిశేషసృష్టి ♦—

తే॥ సకలసృష్టియుఁ గావించి జలజభవుఁడు
మూఢసంహారహేతు తమోగుణంబు
విడిచి సృష్టివివృద్ధికై వెస హిరణ్య
గర్భరూపంబు ధరియించెఁ గౌతుకమున॥ 195

వ॥ అట్టి హిరణ్యగర్భరూపం బెట్టిదనినఁ దన్మాత్రారూపంబైన భూతపంచకంబు జనించిన నందు సత్వగుణంబున సమష్టిరూపంబై జ్ఞానశక్తిపంచకం బుదయించె, ఆభూతపంచకరజోగుణంబున సమష్టిక్రియాశక్తిపంచకం బుదయించె, జ్ఞానశక్తిసమష్టిభూతాంతఃకరణస్థితుండై త్రిమూర్తులలోన బ్రహ్మ హిరణ్యగర్భుండయ్యె నని సూక్ష్మదృక్కులు వచింతురు, అట్లె క్రియాశక్తిసమష్టిభూతప్రాణాధిష్ఠితుండై త్రిమూర్తులలోన భగవంతుండగు విష్ణుండు సూత్రాత్మకుండనంబడు, తదుభయస్థితుండై త్రిమూర్తులలోన రుద్రుం డంతర్యామియనంబడు, ఇది వేదనిశ్చయంబు, మొదల హిరణ్యగర్భరూపంబునొందెనని చెప్పంబడిన బ్రహ్మ మాయచేతఁ దన దేహంబు స్త్రీపురుషభేదంబుగా రెండువిధంబులు చేసె, అందు స్త్రీమూర్తియందు విరాట్స్వరాట్సమ్రాట్టులఁ

బుట్టించె, వారుమువ్వురు బ్రహ్మాండావృతులైరి, అందు విరాట్టు బ్రహ్మాం
డాభిమానియయ్యె, ఆవిరాట్టువలన స్వాయంభువుండను యోగినియగు
శతరూపయును జనించిరి, వారివలనఁ బ్రజాసర్గంబువిస్తరిల్లె, ఇట్లు ప్రాణి
కర్మానుసారంబుగా శివాజ్ఞావశంబున బహుసర్గంబులగుచుండు
మఱియును, 196

క॥ ధరఁ గొందఱు తనయంతన జరఁగునుదత్సృష్టియంచుఁ బలికిరిజడులై
మఱికొందఱు నిజకర్మ। స్ఫురణంబునఁగల్గుననిరి పొసఁగనిపలుకుల్॥

చ॥ మును హిమవంతమందు మునిముఖ్యులు వ్యాసపురస్సరంబుగా
మనమున శంకదోఁచిన సమగ్రతపం బొనరింప రుద్రుఁ డ
య్యనఘుఁడు చంద్రమౌళి పరమాత్ముఁడు నీలగళుండు వేడ్కని
ట్లను గరుణారసస్ఫుటమహామధురాంచితవాక్యవైఖరిన్ 198

సీ॥ "మునివర్యులార మీమనముగల సందేహ
మెఱిఁగితిఁ జెప్పెద నెఱుకపడఁగఁ
గర్మంబునకు శక్తిగల్గదు విశ్వంబు
సృజియింప, నేనును జేయ నొకఁడఁ
బ్రాణికర్మంబు లేర్పడి సహాయముగాఁగ
నెనసృజింపుచునుందు విశ్వమెపుడు
వేదార్థనిశ్చయవిధియిది సత్యంబు
మదినమ్ముఁ"డని చెప్పి మలహరుండు
అటనదృశ్యంబునొందిన నఖిలమునులు
సంతసమునొంది నిజనివాసంబులకును
జనిరి, మీరును నెమ్మదిసర్వకాల
మిదియునమ్మిభజింపుఁ డయ్యాశుసభవు॥" 199

క॥ అనికరుణఁబల్కసూతుని। మునివర్యులుపూజఁజేసి ముదమలరారన్
వినయభయభక్తియుక్తిని। వినుతించిరి వ్యాసశిష్యు విద్యానిలయున్।

• జాతినిర్ణయము •

తే॥ ఇట్లువినుతించి యామునీంద్రు లెలమితోడ
నమ్రులౌచును జాతి నిర్ణయము మాకుఁ
దెలుపు"మన సూతుఁడిట్టని తెలుపఁదొడఁగె
సకలజగదుపకారంబు సంఘటిలఁగ॥ 201

సీ॥ కరకంఠుఁడిది మున్ను ఘటజన్మునకుఁ దెల్పె
ప్రళయకాలంబునఁ బద్మనయనుఁ
డంభోధిశయనించి యభవుఁజింతింపఁగాఁ
దన్నాభిపంకజధామమునను
హైరణ్యగర్భాఖ్యుఁ డజుఁడుజన్మించిన
భూతేశునాజ్ఞచేఁ బూర్వవాస
నావృత్తిఁ దద్వదనభుజోరుపదముల
బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రు
లంగనలతోడజనియించి రందు నుత్త
ములకు నధమాంగనలయందుఁబుట్టినట్టి
వార లనులోమజాతులువీరికంటె
వ్యత్యయము ప్రతిలోమమోయనఘులార! 202

వ॥ మఱియునిం దనులోము లంతరాళికులును బ్రతిలోములు వ్రాత్యులును ననంబడుదురు. సధవయగుబ్రాహ్మణియందు బ్రాహ్మణునకుఁజౌర్యంబునజనించినవాఁడు కుండుఁడనంబడు, విధవయగుబ్రాహ్మణికి బ్రాహ్మణువలనంబుట్టినవాఁడు గోళకుఁడనంబడు, బ్రాహ్మణునకు రాజాంగనయందుఁబుట్టినవాఁడు సవర్ణుండగు, చౌర్యంబునఁబుట్టినవాఁడు క్షత్రజీవికుండగు, బ్రాహ్మణునకు వైశ్యయందు జనియించిన నంబష్ఠుండు, చౌర్యంబునజనియించినఁ గుంభకారుండు, వాఁడే నాపితుండనియనంబడు, శూద్రియందు విప్రునకుజన్మించినఁ బారశవుండగు,

చౌర్యంబున నిషాదుండగు, దౌష్యంతికి బ్రాహ్మణునివలనజనించిన వాఁడు నాపితుండగు, ఆయోగవియందు విప్రునకుజనించినవాఁడు పింగళుండగు, బ్రాహ్మణికి రాజువలనజనించిన సూతుండగు, చౌర్యంబునరథకారుండగు, క్షత్రియస్త్రీలయందు క్షత్రియునకుఁ జౌర్యంబునజనించినవాఁడు భోజుండగు, క్షత్రియునకు వైశ్యయందుజనించిన వాఁడు మాహిష్యాంబష్ఠసంజ్ఞలుగలవాఁడగు, దానియందే చౌర్యంబునజనించిన నచిరసంజ్ఞుండగు, శూద్రియందు క్షత్రియునకు జన్మించినవాఁడు దౌష్యంత్యుఁడనంబడు, దానియందే చౌర్యంబునజనించిన వాఁడు శాలీనుండనంబడు, బ్రాహ్మణియందు వైశ్యునకుజనించిన వాఁడు క్షత్తయనంబడు, దీనియందే చౌర్యంబునజనించినవాఁడు మ్లెచ్ఛుండగు రాజాంగనయందు వైశ్యునకుజనించినవాఁడు శాలికమాగధసంజ్ఞలుగలవాఁడగు, దానియందే చౌర్యంబునజనించినఁ బుళిందుండనంబడు, వైశ్యయందు వైశ్యునకుఁ జౌర్యంబున జనించినవాఁడు మణికారకుండనంబడు, శూద్రియందు వైశ్యునకుజనించినవాఁ డుగ్రుండనంబడు, దీనియందే చౌర్యంబునజనించిన నటకారుండగు, శూద్రునకు విప్రాంగనయందుజనించినవాఁడు చండాలుండగు, దానియందే చౌర్యంబునజనించిన బాహ్యదాసుండనంబడు, శూద్రునకు రాజాంగనయందుజనించిన వైదేహపుల్కసనామంబులుగలవాఁడగు, దీనియంద చౌర్యంబునజనించినవాఁడు వేలవాఖ్యుండగు, శూద్రునికి వైశ్యయందుజనించినవాఁడు పత్తనశాలికనామధేయంబుగలవాఁడగు, దీనియందే చౌర్యంబున జనించినవాఁడు చక్రియనంబడు, శూద్రియందు శూద్రునకుఁ జౌర్యంబునజన్మించినవాఁడు మాణవికుండగు, సవర్ణునకంబష్ఠయందుజనించినవాఁ డాగ్నేయనర్తకనామంబులుగలవాఁడగు, కరణియందు మాహిష్యునికిజనించినవాఁడు తక్షుయు రథకారుండును శిల్పియును వర్ధకియును లోహకారకుండును గర్మకారుండు ననంబడు, విప్రాంగనయం దుగ్రునికిజనించినవాఁడు తక్షవృత్తియగు, వైశ్యయం

దు[గునకుజన్మించినవాఁడు సముద్రుండగు, బ్రాహ్మణియందు నిషాదు
నకుజన్మింగునవాఁడు నాపితుండగు, నృపాంగనయందు నిషాదువలన
జనించినవాఁడు నాపితుండెయగు, విప్రాంగనయందు నాపితువలనజనిం
చినవాఁడు వేణుకుండనంబడు, వేణుకునికి రాజాంగనయందు జనించి
నవాఁడు కర్మకారకుండనంబడు, బ్రాహ్మణియందు దౌష్యంతునకు
జనించినవాఁడు భాగలబ్ధుఁడనంబడు, వైశ్యయందు నిషాదునకుజనిం
చినవాఁడు సునిషాదుండనంబడు, బ్రాహ్మణియందు వైదేహునకు
జనించినవాఁడు రజకుండగు, బ్రాహ్మణియందుఁ జండాలునకుజనించిన
వాఁడు శ్వపచుండగు, ఆ శ్వపచునివలన విప్రాంగనయందుజనించిన
వాఁడు గుహకుండనంబడు, వైశ్యాంగనకుఁ జండాలునివలన జన్మించిన
వాఁ డుదంతకి వేలకసంజ్ఞలుగలవాఁడగు, వీనివలన శూద్రాంగనయందు
జనించినవాఁడా శ్రమకుండనంబడు, ప్రతిలోమనిషాదులకు శూద్రియం
దు భైరవులుదయించిరి, మాగధువలన శూద్రియందుజనించినవాఁడు
కుకుందుండనంబడు, నృపాంగనయందు మాగధునివలనజనించినవాఁడు
ఖనకుండనంబడు, ఆ ఖనకునివలన రాజకన్యకయం దుద్బంధుడుదయిం
చె, ఆయోగవునకి రాజకన్యకయందుఁ జర్మకారుండుపుట్టె. విప్రవ్రా
త్యునకు విప్రాంగనయందు వందికుండుపుట్టె, క్షత్రవ్రాత్యునకు క్ష
త్రాంగనయందు మల్లుకుండుపుట్టె, మల్లునివలనఁ బిచ్ఛలుండును వా
నివలన నటుండు నుదయించిరి. నటునికిఁ గరణుండును గరణునివలనఁ
గర్మసంజ్ఞుండును వానివలన నృపాంగనయందు ద్రమిళుండును వైశ్య
వ్రాత్యునికి వైశ్యయందు సుధన్వుండును బుట్టిరి, వాని కవార్యుండు
ను వానికిభారుషుండును వానికి ద్విజన్ముండును వానికి మైత్రుండును
వానికి సాత్వతుండును వానికి మాతంగుండును వానివలన సూతుండు
ను వానివలన దస్యుండును వానివలన మాలాకారుండును బ్రతిలో
మనిషాదునివలనఁ గైవర్తుండును మాలాకారస్త్రీయం దాయోగుని
వలన శిలాదివర్ణవిక్రేతయును కారాచారుసనూఖ్యయందు నిషాదు

వలనఁ జర్మజీవియుం బసించిరి, విజ్ఞానసాగరులారా! సంగ్రహంబుగా మద్గురుశాసనంబున నగస్త్యునివలన వినిన జాతినిర్ణయంబు మీకెఱింగించితి, స్వజాత్యుక్తకర్మం బీశ్వరార్పణంబుగా యథాశక్తిం జేసినపురుషుండు దానివలన ముక్తిగాంచు, ఇది వేదానుశాసనంబు, సకలజనంబులకు స్వజాతిధర్మవిహీనంబుగాఁ గర్మకోటులొనర్చిననైన ముక్తి లేదు ఇది వేదార్థనిశ్చయంబు, పశ్వాదులకుంబోలె భౌతికంబులగు స్థూలశరీరంబులకు జాతిభేదంబు లేదు; ఈదేహంబె నేనను నహంభావంబున నాత్మకు విప్రాదిజాతిభేదంబు లేర్పడియె; స్వస్వరూపజ్ఞానంబు లేమి దేహాభిమానంబు, బాయకుండుదురు, అట్టిజ్ఞానంబు వేదాంతనిశ్చితంబు, అదియు సద్గురూపదేశంబునఁగలుగు, ఎవ్వాని కపరోక్షజ్ఞానంబుగల్గు వానికి విధినిషేధంబులు లేవు, ఇది వేదనిశ్చితంబు, వర్ణాశ్రమాచారపరులు వేదకింకరులగుదురు, స్త్రీపురుషులయందెవ్వరికైన బ్రహ్మవిజ్ఞానం బపరోక్షంబుగాఁగల్గు వారలకు వర్ణాశ్రమాచారధర్మం బెంతమాత్రంబునుం బనిలేదు, గురూక్తంబుగా నెఱుంగక సర్వవర్ణాశ్రమాచారధర్మంబులు విడిచినవారు ఘోరనరకంబులం గూలుదురు. అట్లుగావున సర్వప్రయత్నంబుల సార్వకాలంబును సర్వవర్ణాశ్రమంబులవారు శ్రౌతస్మార్తకర్మంబులు శ్రద్ధాశక్తులైననడుపవలయు, అట్లైనఁ గ్రమంబుగా ముక్తిఁబడయుదురు"అని సూతుండూరకుండె నంత॥ 203

ఆ॥ జాతినిర్ణయంబు సకలోపకారంబు
శ్రుతులమతము, దీనిసూతువలన
విని మహర్షులంత విజ్ఞానసత్త్వాది
గుణసమృద్ధులగుచు గణుతిగనిరి॥ 204

—◆ తీర్థమాహాత్మ్యకథనము ◆—

తే॥ ప్రీతిదొడరంగ నమ్మునివ్రాతమునకు
"సర్వశాస్త్రార్థ"మిదియని సంగ్రహముగ

దీర్థమాహాత్మ్య మెంతయుఁ దేటపడఁగఁ
జెప్పఁదొడఁగెను సూతుండు శివుభజించి॥ 205

సీ॥ వినుఁడు గంగాద్వారమనుతీర్థమున మేష
సంక్రాంతి నశ్వని స్నాతుఁడగుచు
నుచితంబుగా శివయోగికిఁ దనశక్తి
ధనమిచ్చినను బాపతతులువాయు
రవి మేషగతుఁడైన భువిఁ బ్రయాగమునందుఁ
దగ బ్రహ్మశమనాగ్ని తారలందుఁ
గలకొద్దిధనమిచ్చి కాంచుముక్తినివేగ
నార్ద్రేందుతారల నబ్ధి గంగ
గలయుచోటను మధ్యాహ్నకాలమునను
స్నాన మొనరించి దానముల్ సలిపెనేని
శివుని జెందును, బ్రహ్మవిష్ణ్వీశసేవ్య
బ్రహ్మపదమిచ్చు నర్మద భక్తిఁగనిన॥ 206

క॥ యమునానది వైశాఖని।గమలాప్తునివారమందుఁ గని యున్నదిలో
విమలమతిమునిఁగిసద్ధన।ముమహీసురుకొసఁగెనేనిపురహరుఁగాంచున్

తే॥ శారదావాసమగు సరస్వతిని భక్తి
స్నానమార్ద్రినునొనరించి శైవయోగిఁ
గనిధనంబిచ్చినను బితృజనముఁగూడి
స్వర్గలోకంబుఁజెందు, నిస్సంశయంబు॥ 208

తే॥ సింహమున రవిగురులువసించియుండఁ
దాన మొనరించి గోదావరీనదిఁ దగ
దానములుసేయ గంగను ద్వాదశాబ్ద
ములువసించినపుణ్యంబు పొందునతని॥

తే॥ సకలయోగీశ్వరారాధ్య సహ్యజాత
కృష్ణదరినున్న యయ్యింద్రకీలగిరిని

శివుఁడువసియించి విష్ణ్వాదిసేవ్యుఁడగుచు
స్నానమొనరించు బార్వతీసహితముగను॥ 210

తే॥ అందు నుపవాసమొనరించి యర్హరీతిఁ
బుణ్యతిథులందు దానముల్ భూమిదేవ
సమితికొసఁగి మహాదేవుఁ జంద్రమౌళిఁ
బూజచేసినఁ గల్గును భుక్తిముక్తి॥ 211

సీ॥ భుక్తిముక్తులొసంగ భూతేశుఁడీవిధిఁ
గల్పించెఁ దత్తీరకలితభూమి
దక్షిణకైలాసతటమునగిరిశుండు
నిరతంబువసియించెఁ బరమకరుణ
నా సువర్ణముఖరవాసుఁడై శ్రీమాఘ
మాసంబున మఖర్క్షమాన్యతిథిని
స్నాతుఁడై శివయోగిజనులకుఁ గలకొద్ది
యర్థంబొసంగి యత్యాదరమునఁ
గాళహస్తీశు సర్వేశుఁ గాలకంఠుఁ
బూజచేసినవాఁడొందు భుక్తిముక్తి
తన్మహత్త్వంబువర్ణింపఁ దరముకాదు
నలువకైనను వేనోళ్ళచిలువకైన॥ 212

ఉ॥ కంపయనంగనొక్కనది కంజజనిర్మిత మందు భక్తిని
ష్కంపత బ్రహ్మవిష్ణువులు స్నానమొనర్చి నిరీహచిత్తులై
యింపుగసన్నుతించిరి మహేశ్వరునిం భగహస్తతారలఁ
దెంపున నన్నదీస్థలి నుదీర్ణత దానమొసంగ ముక్తియా॥ 213

సీ॥ కపిలనా నొకనది గలదు భూస్థలి భద్ర
కాళి శ్రావణమాసకలితపూర్ణి
మాతిథిఁ దత్తటిజ్యోతిపట్టణమందుఁ
బరమేశునిలిపి సద్భక్తిఁ బూజ

గావించె నిచ్చోటఁ గలకొద్దిధనధాన్య
వస్త్రాదులిచ్చినవారికెల్ల
భుక్తిముక్తులుగల్గుఁ బుణ్యాస్పదంబైన
ముక్తానదీతీరమున నమున్న
చాపగతిభానుఁడుండఁగా సర్వసురలు
స్నానమొనరించి శివుఁగొల్చినారు, మనుజు
లట్టికాలంబునందున నన్నవస్త్ర
ములను శివయోగిఁబూజింప ముక్తిగలుగు॥ 214

వ॥ మఱియు వృద్ధాచలంబున వృద్ధాచలేశ్వరుండైన శివుండు మణిముక్తానదిజలంబుల మధ్యాహ్నస్నానంబొనరించినవారికి ముక్తి నొసంగు, అద్దేవు సేవించిన సర్వసిద్ధియగు, శ్రీమద్వ్యాఘ్రపురంబున శివుం డంబికాసహితంబుగాఁ జిదాకారలింగంబై యుండె నందు, మాఘమాసంబున మఘానక్షత్రంబున శ్రీకరక్షణార్థంబు విష్ణ్వాదులంగూడి శివగంగాజలంబుల స్నానంబు సేయుట నందు స్నానంబుచేసిన సర్వజనంబులను బ్రహ్మలోకంబు ప్రాపించుఁ దానికిఁ బ్రాగుదీచీదిశయందు బ్రహ్మతీర్థంబు సముద్రతటంబునఁ గలదు, అది త్రిమూర్తిసేవితంబు వరుణుం డందు బ్రహ్మహత్యంబాసె, అతనికిఁ బ్రత్యక్షుండై శివుండు వరుణుంజూచి మాఘమాసంబున మఘానక్షత్రంబున నిందు స్నానదానంబులుచేసిన బ్రాహ్మణాంత్యజాదులకు సమంబుగా ముక్తిగలుగునని వరంబిచ్చె, అందుఁ బర్వంబుల స్నానంబుచేసిన గతకల్మషుండై ముక్తుండగు, బ్రహ్మపురాఖ్యంబునకు మధ్యంబున బ్రహ్మతీర్థంబున రోమశుండు కల్పాదియందు బ్రహ్మాదులంగూడి సృష్ట్యర్థం బీశ్వరుఁ బూజించె. అర్కవారంబుల గ్రహణపర్వంబుల నందు స్నానంబు చేసి ధనంబొసంగిన నతం డీశ్వరుండగును, ఆ బ్రహ్మపురంబునకుఁ బశ్చిమంబున సూర్యపుష్కరిణీతీర్థంబునం దర్కవారంబుల గ్రహణాదిపర్వంబుల స్నానదానంబులొనర్చిన ముక్తుండగు నచ్చోట, మున్ను పూ

షుండు దక్షాధ్వరధ్వస్తంబులగు దంతంబులు వడసె, మున్నింద్రజిత్తు రథంబెక్కి లంకకరుగఁ దద్దక్షిణతటంబున రథంబు నిలువంబడిన నచట శివునారాధింప సంభాసహితుం డీశ్వరుండు ప్రత్యక్షుండై యందునిల్చి నం గొనిపోవ నుద్యుక్తుండైన నశిఖ్యాంబగుటయుఁ బ్రదక్షిణత్రయం బుగావించి రథంబెక్కి లంకకుంజనె. అందు,బర్వంబుల స్నానంబుసేసి బ్రాహ్మణులకు భోజనంబిడినఁ బాపనిర్ముక్తుండై శివలోకంబుఁజెందు, కావేర్యుదధిసంగమస్నానంబు సర్వపాపహారంబు, శ్వేతారణ్యకుం భకోణమధ్యార్జున మంగళవంశకామతీర్థ ద్యుతిస్థాన త్రికోటికకా వేర్యాదితీర్థంబుల సర్కవారంబులఁబర్వంబుల స్నానంబు చేసి పరమే శ్వరునారాధింప ముక్తుండగు,ఈస్థానంబుల మృతుండైనఁ బాపకర్ముం డును ముక్తింగాంచు, ఈస్థానంబుల ననేకులుమృతిబొంది ముక్తులైరి, ఇవి సర్వకామంబులొసంగు,మఱియు వల్మీకతీర్థంబు త్రిమూర్తిసేవితం బునుసూర్యాదిగ్రహామహర్షిసేవితంబును, అందు ఫాల్గుణమాసంబున వ్యతీపాతమునందు స్నానంబుచేసి దానంబులొసంగినఁ గేవలముక్తిసంభ వించు, క్షీరకుండంబునకుఁ బశ్చిమంబున దేవతాతీర్థంబుగలదు,అందు మున్ను దేవేంద్రుండు ప్రతిపర్వంబునందు స్నానంబుచేసి వత్సరాంతం బున వల్మీకేశ్వరునకుఁ బ్రణామత్రయంబొనర్చి ముక్తుండయ్యె. అందు ఫాల్గుణంబున నుత్తరయందు సర్కవారంబునఁ గృష్ణాష్టమి సార్ద్రి యందు స్నానంబు చేసిన మానవులు పరమగతిం బ్రాపింతురు, మఱియు బశ్చిమ సముద్రతీరంబున యోజనవిస్తీర్ణంబై సోమనాథంబను పుణ్య తీర్థంబువిలసిల్లు, అందుఁ బర్వంబుల నార్ద్రాష్టమీవ్యతిపాతముల సర్క వారంబునఁ జతుర్దశిని స్నానంబుచేసి యుపవసించి భస్మరుద్రాక్ష భూషితుండై శివుంబూజించి శివయోగీంద్రుల నన్నపానాదులఁ దృప్తి నొందించువాఁడు సంసారబంధనిర్ముక్తుండగు, మఱియును.

సీ॥ కలదు సేతువునందు గంధమాదనమునఁ
దీర్థరాజము మహాదివ్యపదము
శ్రీరామచంద్రుండు సీతాసమేతుఁడై
గరుడగంధర్వకిన్నరులుగొలువ
సుగ్రీవముఖకపుల్ సుముఖులై తనుఁగూడ
నచటఁదానముచేసి యభవు నీశు
రామేశ్వరాభిఖ్యఁ గామసంహారు నిల్పి
దానంబులెన్నేని దనరఁజేసి
పంక్తికంధరుఁజంపిన బ్రహ్మహత్యఁ
బాసి శివపూజగావించి భక్తియుక్తి
మరలఁ బురికేగి నిజరాజ్యభరముపూనె
సేతుమహాత్మ్య మేరికిఁజెప్పవశము॥ 216

సీ॥ రామేశ్వరంబేగి రామేశుదర్శించి
యార్ద్రపర్వంబుల నర్కశుక్ర
వారంబులను వ్యతీపాతముల షడశీతి
ముఖపుణ్యవాసరంబులను భక్తి
స్నానంబుచేసి స్వశక్తిచే దానముల్
చేసి యాజగదీశు శివు మహేశు
లౌకికవైదికలక్షణస్తుతులచేఁ
బ్రణుతించి సప్రదక్షిణముగాఁగ
నందు మాసంబునిల్చి మాసాంతదినము
నందు నుపవాసముండినయనఘులకును
బంచవిధమహాపాపముల్ పాయు,నిజము
తరమె యమ్మహాస్థలిఁజెప్ప ధాతకైన॥ 217

తే॥ వేదశాస్త్రాగమంబులు వెదకివెదకి
తీర్థమహాత్మ్యమిదియని దేవదేవుఁ

డంబికకుఁ దెల్పె నదియుఁ దా సంబ గుహున
కొనఁగఁ దెల్పె గుహుండుదా ననిమొవిధికి॥ 218

క॥ విధియును మద్గురుమూర్తికి। బుధనుతులకుఁ గరుణతోడ బోధించెను స
త్కథదీని నాకు మద్గురుఁ। డధికుండై తెల్పె వేడ్క యమివరులారా!

ఉ॥ నేను గృపావిశేషమున నెమ్మదలిర్పఁగ మీకుఁజెప్పితిఁ
మానకమీరు శిష్యులకు మన్ననతో నెఱిఁగింపుఁడింక నో
మౌనివరేణ్యులార! గరిమంబునదీనిఁ బఠించు నెవ్వఁడా
మానిసముందుగాంచును సుమంగళమోక్షరమాధిపోన్నతిఁ॥ 220

సీ॥ పుణ్యకాలములసీ పుణ్యచారిత్రంబుఁ
బఠియింప సర్వపాపములుఁ బాయు
శివభక్తియుక్తిచేఁ దవిలితీర్థశ్రాద్ధ
ములయందువినిపింపఁ గలుగుధనము
దేవతాపూజల భావించివిననేని
బ్రహ్మవిష్ణ్వీశు లా భవ్యమతికిఁ
బ్రత్యక్షమగుదురు,పద్మాక్షుడునుదీనిఁ
బఠియించు శివుకృపాబలముగోరి

మీరు శంభుప్రసాదంబుకోరి యింకఁ
బాఠమొనరింపుఁ డీకథ భక్తితోడ"
ననుచుమునులకుసూతుఁ డత్యంతకరుణ
బోధచేసె మహానందపూర్ణుఁడగుచు॥ 221

సీ॥ సోమార్ధశేఖరు సోముఁ బరాపరు
శంభు మహాదేవుఁ జంద్రమౌళి
సర్వజ్ఞు సర్వేశు సర్వకారణు శర్వు
సంసారరోగభేషజు మహేశు

దేవర్షి వందితదివ్యపాదాంబుజు
సర్వేశ్వరజ్ఞుని సకలగురుని
హృదయాబ్జమున నిల్పి యెసఁగ ధ్యానము చేసి
దండవద్వినతులు ధరనొనర్చి
వ్యాసు సంసారతారకు నాత్మగురుని
ధ్యానమొనరించి సూతుండు మౌనివరుల
విడిచి కైలాసగిరిని విమక్తభూమి
నిర్వికల్పసమాధి నున్న యతిఁబూని॥ 222

క॥ సద్రాజవినుత! సంతత, భద్రా! కౌలగానివంశభవకోటయ్యా
క్షుద్రహృదంబుజనిలయా!, భద్రేభసమాఖ్యదైత్యపాటన! గిరిశా!॥

మాలిని॥ వటవిటపినివాసా! వర్ణితశ్రీవిలాసా!
నిటలతలసునేత్రా! నిర్మలానందగాత్రా!
జటిపటలనిషేవ్యా! స్వాంతకంజాతభావ్యా!
నటదురునిజలీలా! నవ్యవిజ్ఞానశీలా! ॥ 224

* గద్య *

కొప్పరా జనంతామాత్యపౌత్ర లింగనార్యపుత్ర సుజనవిధేయ
నరసింహనామధేయ ప్రణీతంబైన శ్రీస్కాందంబను
మహాపురాణంబునందు సూతసంహితయందు
శివమాహాత్మ్యఖండంబు సర్వంబును
ప్రథమాశ్వాసము.

వ॥ ఇట్లమ్మధురాధరీతిలకం బయ్యుత్తమతపోనిధిసన్నిధికేతెంచి మహీధరంబుచందంబున నిశ్చంచలుండై యున్నఁ గనుంగొని కనుంగొనలనవ్వునివ్వటిల్ల నల్లనల్లనఁ జేరంజని, 306

సీ॥ గవిసెనసడలించి కమనీయవిస్ఫూర్తి
నిగనిగల్గలడాలు నెఱయఁదుడిచి
తనరుదక్షిణహస్తమున దండమొనరించి
జిగిదేరుమేలిసోయగపుఁగాయ
లపరంజికుండలనపహసించెడిగుబ్బ
కవదాకఁ దంత్రులుకలయదీటి
యొనరుమెట్టులుచక్కనొత్తి రాగవ్యాప్తి
నొనరించి తాళలయోరుగతిని
మంద్రమధ్యమతారనిస్తంద్రరూఢి
వెలయ గీతప్రబంధముల్ చెలువుమీఱఁ
జేతనంబు లచేతనస్థితివహింప
వీణవాయించె లీలాప్రవీణయగుచు॥ 307

క॥ ఆనలినాక్షీతిలకము । గానంబత్యంతసౌఖ్యకరమై ఘనమై
వీనులవిందై వెసబ్ర । హ్మానందంబగుచునలరె నతులితఫణితిన్ ॥

క॥ మృగములుచొక్కు వహించెను
నగములుమిక్కిలిద్రవించె నానాగతులన్
ఖగములువిభ్రమమొందెన్
జగములహో! భూరిచిత్రసంస్థితిఁదనరెన్ ॥ 309

తే॥ పొంకముగ సారదారువు లంకురించె
చిత్రవైఖరిఁ జిత్రముల్ జీవకళలు
దాల్చె నేమన వచ్చు నత్తలిరుబోణి
యతులగాంధర్వగీతవిద్యానిరూఢి ॥ 31

వ॥ ఇత్తెఱంగున నామెఱుంగుబోణి తనసంగీతప్రసంగంబుకొంత
తడవు నెఱపి మనంబునం గరంగక చట్టుంబోలి యెప్పటియట్టు నిట్టట్టు
కదలకయున్న యప్పుడమిఱేనిపట్టి దిట్టతనంబును మనంబునం బొగడి
మగుడి విలాసవచనరచనాచమత్కారలాస్యకేళీనైపుణ్యంబు తేర్పఱించి
చేసరి చిత్తం బుత్తలపడ నత్తలోదరి తనపొత్తు కత్తియలతో నిట్లనియె,

* రంభ శతకవచునితపస్సు భంగపఱుపలేకపోవుట *

క॥ "అండజయానా! యీమునిమండను నెమ్మనములీల మది నేచంగాఁ
జండతరస్థాణువో బలు కొండయొకో కిట్టెయుంట కుంభినిగలదే॥ 312

ఆ॥ కలికి! యడవిలోనఁ గాసిన వెన్నెల । పగిదియయ్యె నాదుపాటయెల్ల
సకియ! చెవిటివద్ద శంఖంబుఁ బట్టిన । మాడ్కి యయ్యె నాదుమాటలెల్ల॥

సీ॥ జోరీఁగ మందారసుమగళన్మకరంద
మాధుర్య మెఱుఁగునే మధురవాణి!
పరిపక్వసహకారఫలరసమాధురి
శలభ మెఱుంగునే జలదవేణి!
రమణీయసంగీతరసపరిపాకంబు
రాసభ మెఱుఁగునే రాజవదన!
పసిబాలుఁ డేర్పడఁ బర్వచంద్రుని కళా
సౌందర్య మెఱుఁగునే కుందరదన!
యిట్టిమూర్ఖుండు నన్నెట్టు లెఱుఁగనేర్చు
నెన్ని పల్కినఁగాని యోసన్నుతాంగి!
తపము నెయిటువంటియెడలకు దివిజనాథుఁ
డనుప మముబోటివారల నలరుబోణి! 314

• రంభ యింద్రుని దూఱుట •

సీ॥ జడదారిమవ్వంపుజవ్వనితోఁ గూడి
శాపమొందిన దురాచారిగాఁడె
చేతులతీఁటవోఁ జిడిముడిపాటుతోఁ

గొండలనఱకిన కుమతిగాఁడె
పొలసుతిండుల నెల్లఁ బోరిలోఁ దయలేక
బలునిద్రపుచ్చిన చిలిపిగాఁడె
తనజముదాళికై తపసికన్నియ వేడి
ఘనతఁ బ్రాణముగొన్న కష్టిగాఁడె
పరఁగ గాధేయు నుగ్రతపంబు చెఱుపఁ
బంచి నను రాయిఁ జేసిన భ్రష్టుగాఁడె
యిట్టిదుర్మార్గుఁడనుచు మున్నెఱిఁగి పనుప
నేలవచ్చితి నయ్యయో లోలనయన!” 315

వ॥ అనిపలికి 316

క॥ “ఆడుటొ రాలుగరంగఁగఁ। బాడుటొ చౌశీతిబంధఫణితిఁ రతుల౯
గూడుటొ యీతనితపమును। వేడుకఁ జెఱుచుటలు మనకు వింతే చెలియా!

వ॥ కావున నెప్పటి నెలవునకుం బోద”మనిపలికి యక్కలికి చెలువలుగొలువ మఱలిచనియెనంత 318

—శివుఁడు శతకవచునికిఁ బ్రత్యక్షమగుట—

సీ॥ కడలిఁబండినవాఁడు గాలితిండులఱేఁడు
సమ్ముగా సొమ్ముగా నలరువాఁడు
వేలుపువిడిమట్టు వెల్లనిబల్గట్టు
విల్లుగా నిల్లుగా వెలయువాఁడు
చలిమలదొరపట్టి సత్తిపట్టినజెట్టి
యాలుగాఁ జూలుగా నమరువాఁడు
జముతండ్రిజముకోడె చక్కని తెలికోడె
పూవుగా మావుగాఁ బొసఁగువాఁడు
మేలుగలవాఁడు జేజేలనేలువాఁడు
మించువాఁ డల్ల ఫీసులఁ ద్రుంచువాఁడు

మీఁఱువాఁ డెల్లతపసులుగోరువాఁడు
దండివాఁడు విసంపుమే ల్తిండివాఁడు॥ 319

క॥ గోపతిగోపతిగోభా। మాపతిగీష్పతిమునీంద్రమానసవినుత
శ్రీపాదాంబుజయుగళుఁడు। మాపతిప్రత్యక్షమయ్యె మానికిఁబ్రీతిన్॥

వ॥ ఇట్లు బేసికంటివేలుపు కట్టెదురంబొడకట్టిన రాచపట్టి పట్టం జాలని తోషంబున నవ్వృషధ్వజు మకరధ్వజసంహారు పాదపద్మంబులకు సాష్టాంగదండప్రణామంబులాచరించి లేచి ముకుళితకరకమలుండై యిట్లని స్తుతియించె. 321

సీ॥ భూషణీకృతసర్వభూభరణభుజంగ
జంగమస్థావరాంచత్ప్రపూర్ణ!
పూర్ణిమాచంద్రికోదీర్ణనిర్మలకాయ!
కాయజాఖర్వ దుర్గర్వహరణ!
రణకళావిభవ నిర్దళితగజాసుర!
సురలోకనిస్తులసుభగదక్ష!
దక్షకన్యాపయోధరమనస్సంచార!
చారణగేయ భాస్వత్ప్రతాప!
భావనిశ్చయముక్త విపక్షపక్ష!
పక్షిరాడ్ధ్వజ దివ్యప్రభావబాణ!
బాణగీర్వాణరిపుముఖభక్తవరద!
వరదయాకర! శివ! శర్వ! శరణుశరణు॥ 322

సీ॥ తీరైనకడియంబు తెల్లనిపాముగా
మీఱినసామి! జోహారునీకు
అల్లిబిల్లగురాణి తెల్లనియేఱుగా
మీఱినసామి! జోహారునీకు
మొల్లమైఁదనతావు తెల్లనిగట్టుగా
మీఱినసామి! జోహారునీకు

తేజైనతలపువ్వు తెల్లనిగాముగా
మీఱినసామి! జోహారునీకు
తెల్ల తేజీవజీ రల్ల తెల్లతపసి
తెల్ల యేనుఁగు రాహుత్తు తెల్లదీవి
యెల్లగల వేల్పుపొగడఁగ నుల్లసిల్లి
మీఱు తెల్లనిసామి! జోహారునీకు॥ 323

క॥ నల్లనివన్నియదుప్పటి। నల్లనిదోరవిడిదిదోనయు నల్లనియాలున్
నల్లనికుత్తుకగలిగిన। చల్లనిమాతండ్రి! నీకుశరణుమహేశా! 324

వ॥ దేవా!నీవు జగదుద్భవస్థితిలయకారణుండవై రాజససాత్త్విక తామసగుణంబులగుఱియించి శతానందగోవిందరుద్రరూపంబుల వర్తింతువు, సర్వభూతాంతర్యామివి, సర్వేశ్వరుండవు, పురాణపురుషుండవు, కాలమూర్తివి, ఆదిమధ్యాంతరహితుండవు, అవ్యయుండవు, అక్షరుండవు, అగోచరుండవు, ఇట్లునీకునమస్కరించెద"నని పల్కి మఱియు॥ 325

సీ॥ "శ్రీకరద్యోధునీస్నిగ్ధజటాతతుల్
రమణీయచిత్రపత్రములుగాఁగ
రంగదుత్తుంగవిరాజితస్వర్ణదీ
భంగకణములు పుష్పములుగాఁగ
ఘనతరామృతమయూఖప్రాంచదుత్పల
బాంధవఖండంబుఫలముగాఁగఁ
బ్రాలేయభూమిభృద్ధవలసద్దేహంబు
వేల్లితపల్లీమతల్లిగాఁగఁ
గలిగిమదభీష్టఫలములుగలుగఁజేయు
కల్పకంబీవయగుచు సాక్షాత్స్వరూప
మునను జనుదెంచినట్టులఁ గనఁగనయ్యె
శస్తగోపతిగోపతి! శరధిశరధి!" 326

వ॥ అనిపలికిన నంతకాంతకు డత్యంతసంతోషస్వాంతుండై తన
యమందవచోమకరంద బిందుబృందంబుల నారాజసంక్రందననందను
డెందంబునకు నత్యానందంబుఁబొందుపఱచుచు నిట్లనియె, 327

క॥ "తపమునకు మెచ్చితిం గృప! నృపసుత! నీకెద్దియైననిచ్చెదఁ గానన్
నెపమిడక నీదుకోరిక। చెపు"మన నిట్లనియెఁ జంద్రశేఖరుతోడన్॥

వ॥ "దేవా! నిఖిలాభియాతిదుర్లంఘ్యవిరాజత్తేజోవిశేషంబును
నఖర్వదుర్వారశాశ్వతైశ్వర్యంబునుసురాసురాభేద్యమానానూనాస్త్ర
శస్త్రవిద్యానవద్యనైపుణ్యంబును గామగమనంబుగా శతాంగంబునుని"
మ్మనిపలికి మఱియును, 329

తే॥ "సరవిమాతండ్రి చంద్రశేఖరుఁడు పేరు
గలుఁగ జేసెను వెస శతకవచుఁడనుచు
రూఢి నయ్యర్థమున కనురూపముగను
గవచములునూఱొనర్పు నాగాత్రమందు॥ 330

వ॥ అవియును విపక్షదుర్నిరీక్ష్యంబులును నత్యంతగుంభితంబు
లునుబరశస్త్రాభేద్యంబులునై యుండునట్టుగాఁ గరుణసేయు"మని ప్రార్థిం
చిన నవ్వరంబిచ్చి చిచ్చరకంటిసామి తననెలవునకుంజనియె నంత, 331

తే॥ శతకవచుఁడటఁ బాసి విశ్రుతసమస్త
నిస్తులైశ్వర్యయుక్తుఁడై నిజపురంబు
కేగి యత్యంతవిభవమహేంద్రుఁడగుచు
నుండి దిగ్రాజనికరంబు గండణంచె॥ 332

వ॥ ఇట్లు దిగ్విజయంబుచేసి, 333

సీ॥ మందరసుందరకందరభూములఁ
కైలాసపర్వతకటకములను
మంజులహేమాద్రిమణిశిఖరంబులఁ
బృథులనందనచైత్రరథములందు

మలయాగనిలయోరుమలయజచ్ఛాయల
రాజితోద్యానాంతరంబులందుఁ
కాంచననవరత్నకలితహర్మ్యములందు
సలలితకృతకాద్రితలములందు
సారసోత్పలకల్హారషండహారి
భూరిశృంగారకాసారతీరములను
గామగమనశతాంగంబుకడఁక నెక్కి
ప్రేయసియుఁ దాను విహరించుఁ బ్రియమెలర్ప॥ 334

వ॥ ఇట్లు యథేచ్ఛావిహారంబుల దినంబులుపుచ్చుచుండె నంత.

—మణికంధరునికథ—

క॥ మణికంధరుఁ డనుయక్షుఁడు ఫణిరాడ్గ్రైవేయునకును బరమప్రియుఁడౌ
ధనదునిమిత్త్రుఁడు వైభవఘనుఁడై మణినగరమందుఁ గాపురముండున్॥

తే॥ అతనిపుత్త్రిక మహితాపరావతార
మోహినీదేవి త్రైలోక్యమోహనాంగి
తతనిరీక్షణమాలికాజితకురంగి
శ్రీహరికుమారు వజ్రాంగిమోహనాంగి॥ 337

ఉ॥ చక్కని మేల్మికుందనపసల్ సరిపోలుగఁ దూచి నిద్దపుం
జుక్కలతేనిచాయలొంగి సొంపుగ నందులమేళవించి పెం
పెక్కుడు క్రొమ్మెఱుంగులు పయిందిగఁ బాఱఁగఁ గమ్మిచేసెఁబో
యక్కనకాంగి నబ్జభవహాటకకారుఁ డపూర్వవైఖరిన్॥ 338

తే॥ ఆత్మవిద్వేషవిషమాంబకాఖ్యఁ దనరెఁ
దలఁపఁ దన్నామధేయంబు తనను జెందె
ననుచు నాఱవశరముగ మనసిజుండు
చేసికొనఁబోలు నక్కన్యఁ జిత్రఫణితి॥ 339

సీ॥ ఇరులతో నీలంపుసరులతోఁ దుమ్మెద
గరులతో వెనఁబోరుఁ గురులతీరు

చెండ్లతో మారేడుపండ్లతో బంగారు
గిండ్లతోఁ దివురుఁ జాలిండ్లసోరు
చిలుకతోఁ గపురంపుఁబలుకుతో విరితేనె
కొలఁకుతో జగడించు బలుకుసంచు
పూలతో నలువగుత్తాలతోఁ గళ్కువ
జాలతో నిక్కు హాసంబు టెక్కు
ప్రాపు మరుతూపునకుఁ దళ్కుచూపు చూపు
మీఱుఁ జీమలబారుఁ జెన్నారు నారు
ఠీవి యమృతంపుబావి చెంగావి మోవి
ముదితరూపంబు త్రైలోక్యమోహనంబు॥ 340

సర్వలఘుగీతము॥ అవుర!పలుకఁగనలవియె హరిణనయన
బెడఁగునునుజిగిబిగితొడ లొడలు నడలు
మనమునకుఁ దెలియవశమె వనజవదన
ఘనవదనరదనపదనఖములసొబగు"॥ 341

వ॥ అనినవిని "తదనంతరకథావిధానం బెఱిఁగింపు"మనుటయు,॥

క॥ సామీరిస్తుత!సద్గుణ భూమీ! భూమిముఖపంచభూతసదాంత
ర్యామీ! చామీకరభ! శ్రీమహిళాకామి! శేషశిఖరస్వామీ!343

సుగంధి॥ జారచోరవీరవార! సారచారువర్ణనో
దార! తారహార! హీరతారకోరుకీర్తివి
స్తార!ఘోరభూరివైరి! వారణాతిదారణా!
స్ఫారశూర!ధీరచిత్తసారసప్రచారణా॥ 344

గద్య॥ ఇది...అన్నమరాజాన్వయపయఃపారావార సంపూర్ణపూర్ణిమా
సుధాకర సకలగుణరత్నాకర విద్వజ్జనవిధేయ రమణ
యనామధేయ ప్రణీతంబైన శంతనురాజ
చరిత్రంబను మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

పూర్వయుగేషుహిగురుదారగమనగోవధ విధవోద్వాహాదయో మనుష్యాణాం ధర్మాఏవ కలియుగేత్వమీసుతరామధర్మాఏవయథా తథైవాయమపి- నహీదానీంబ్రాహ్మణ బీజాచ్ఛూద్రాది యోన్యాముద్భూతో బ్రాహ్మణఇతివ్యవహ్రియతే- వ్యవహారాశ్రయో హిబ్రాహ్మణత్వాదిః పరమార్థతోద్వైతస్యైవాభావాత్ - తస్మాత్కలియుగే బ్రాహ్మణేన విధివదూఢాయా ముత్పన్నఏవ బ్రాహ్మణః సఏవ షట్కర్మాచరణయోగ్యఇతిసిద్ధం -ననుజన్మనాజాయతేశూద్రః కర్మణాజాయతేద్విజః వేదపాఠేనవిప్రస్స్యాద్బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణఇతిస్మరణాత్ బ్రాహ్మణేనబ్రాహ్మణ్యాం విధివదూఢాయా ముత్పన్నోనబ్రాహ్మణః కింతు శూద్రఏవేతిచే న్నైవం - కింసర్వేమనుష్యాజన్మనా శూద్రాజాయంతఇతితవవాదః ఉతకతిచిత్ - నాద్యః చండాలాదీనామపి శూద్రత్వాపత్తేః - ద్వితీయేపి - కింశూద్రాయా ముత్పన్నాఏవశూద్రా యద్వాక్షత్రియస్త్ర్యాదిషు - ఆద్యేబ్రాహ్మణ్యాంజాతస్యనశూద్రత్వం - ద్వితీయేతు వ్యవహారవిరోధాదిః- నచైవంశూద్రాపుత్రశ్శూద్రఏవ బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణస్స్యాదితివాచ్యం-యదిశూద్రాపుత్రః కర్మణాద్విజస్స్యా ద్వేదపాఠేనచ విప్రస్స్యాత్తర్హి జ్ఞానేన బ్రాహ్మణోపిస్యాన్నతుతథా దృశ్యతే-కింతర్హి బ్రాహ్మణ్యా ముత్పన్నఏవ జన్మనా శూద్ర శ్శూద్రసమః కర్మాభావాత్, కర్మణాతు సఏవద్విజః తస్యైవకర్మాధికారా గ్రహత్వాత్ - వేదపాఠేనచ సద్విజఏవవిప్రః, జ్ఞానేనతు సవిప్రఏవబ్రాహ్మణఇతికృత్వా బ్రహ్మజ్ఞానప్రయుక్తం బ్రాహ్మణత్వమపి బ్రాహ్మణ్యా ముత్పన్నస్య బ్రాహ్మణస్యైవ నాన్యస్య ద్విజత్వవిప్రత్వవదితిబోద్ధవ్యం - ననుయదిజన్మనైవ బ్రాహ్మణ్యాం బ్రాహ్మణా దుత్పన్నోబ్రాహ్మణస్తర్హి కథంతస్యపునః బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణత్వం పిష్టపేషణవద్విరోధాదితిచేదుచ్యతే - పుంలింగో నపుంసకలింగశ్చేతి ద్వివిధస్తావ ద్బ్రహ్మశబ్దః - తత్రపుంలింగాద్బ్రహ్మ శబ్దాచ్చతుర్ముఖవాచకా జ్జాతౌవాచ్యాయాం బ్రాహ్మణశబ్దో నిష్పన్నః - సచదర్శితః - క్లీబాద్బ్రహ్మశబ్దాత్పరబ్రహ్మవాచకాత్ జ్ఞానేవాచ్యేనిష్పన్నో బ్రాహ్మణశబ్దోఽన్యః - నాత్రబ్రాహ్మోఽజాతావితిసూత్ర ప్రవృత్తిః పుంలింగబ్రహ్మశబ్దస్యైవ తత్రగ్రహణాత్ - సచ తావాన్వే దేషుసర్వేషుబ్రాహ్మణస్యవిజానత ఇతిగీతాభాష్యే శ్రీ శంకరాచార్యైర్దర్శితః బ్రాహ్మణస్సన్యాసీతి - విదుషఏవసన్యాసాధికారా త్సన్యస్తస్యైవబ్రహ్మజ్ఞానిత్వాచ్చ బ్రాహ్మణోబ్రహ్మజ్ఞానీ సన్యాసీత్యర్థః - నచక్షత్రియాదీనాం సన్యాసాద్బ్రహ్మజ్ఞానలాభే బ్రాహ్మణత్వం స్యాదితివాచ్యం బ్రాహ్మణోనిర్వేదమాయాదిత్యాదిశ్రుతే ర్బ్రాహ్మణస్యైవసన్యాసాధికారాత్ తస్మాత్, జాత్యాయో బ్రాహ్మణః సఏవకర్మాచరణాదినాద్విజత్వాదికంసంపాద్య జ్ఞానేనాపిబ్రాహ్మణోభవతి నత్వన్యఇతికృత్వానపిష్టపేషణవిరోధః - నాపిశూద్రాదీనాం జ్ఞానేనబ్రాహ్మణత్వాపాతః- వజ్రసూచ్యుపనిషత్తు క్రియావాచినంబ్రాహ్మణశబ్దంప్రగృహ్య బ్రాహ్మణత్వంనజాతిరిత్యుక్తవతి- నతుజాతివాచినం బ్రాహ్మణశబ్దం - తథాసతి శ్రుతిస్మృత్యాదిబహువిరోధేన వజ్ర సూచ్యుపనిషదోఽప్రామాణ్యప్రసంగాత్ - తథాహి వేదవిద్బ్రా

ఎల్లరకుఁ జెల్లమారీతి నేనుదాని
* తెలుఁగు వ్రాసితి నితిహాసకలితముగను ॥ 234

హ్మణేవసంతి, బ్రాహ్మణోస్య ముఖమాసీత్ బ్రాహ్మణోనిర్వేదమాయా దిత్యాదిశ్రుతయః - గర్భాష్టమే బ్రాహ్మణముపనయీత, బ్రాహ్మణస్యధనం భైక్ష్యం, బ్రాహ్మణక్షత్రియవిశాం స్వభావప్రభవైర్గుణైః, ఇత్యాద్యాస్స్మృతయః పురాణాదీనిచే హానుసంధేయాని - వ్యవహారస్తు సార్వజనీనః ప్రత్యక్షఏవ బ్రాహ్మణోయం క్షత్రియోయం వైశ్యోయం శూద్రోయమిత్యాదిః - బ్రాహ్మణశబ్దో జాతివాచీహి సర్వలోకవిదితః క్షత్రియాదిశబ్దవత్ - జ్ఞానవాచీ బ్రాహ్మణశబ్దస్తువిద్వద్వ్యవహారమాత్రగోచరః నసార్వజనీనఇతి సర్వమవదాతం. ఇతి బెల్లంకొండ రామకవికృతిషు బ్రాహ్మణశబ్దవిచారః.

* 1910 సం॥, జూన్, (అభినవసరస్వతి)

బ్రాహ్మణత్వవిచారము.

లోకమున జాతినో క్రియనో గుణమునో సంజ్ఞనో ప్రవృత్తికినిమిత్తముఁ జేసికొని ప్రతిపాద్యప్రతిపాదకతాసంబంధముతో శబ్దము లర్థములందువర్తించునని యున్నది. అర్థము ప్రతిపాద్యము శబ్దము ప్రతిపాదకము. ప్రతిపాద్యతాసంబంధముతో నర్థము శబ్దమందుండుననియుఁ బ్రతిపాదకతాసంబంధముతో శబ్ద మర్థమందుండుననియు శాస్త్రనియమము. గోవను ప్రవృత్తికి గోత్వజాతి నిమిత్తము. పాచకుఁడను ప్రవృత్తికిఁ బచనరూపక్రియనిమిత్తము. నీలఘటమను ప్రవృత్తికి నీలరూపగుణము నిమిత్తము-రాముఁడు కృష్ణుఁడను ప్రవృత్తికి రామకృష్ణరూపసంజ్ఞ నిమిత్తము. ఇట్లుండఁగా బ్రాహ్మణశబ్దము జాతివాచియా లేక క్రియావాచియా మఱిసంజ్ఞావాచియా గుణవాచియా యనుసంశ మిచటవిచార్యము.

ఐతే బ్రాహ్మణజాతి యిట్టిదని నిరూపింపవీలులేనందున బ్రాహ్మణశబ్దము జాతివాచికాదని కొందఱందురు. ఎందుచేతవీలులేదన్న వారిట్లుచర్చింతురు. ఎట్లనఁగా బ్రహ్మముఖమునఁబుట్టినవాఁడు బ్రాహ్మణుఁడా? లేక బ్రాహ్మణుఁడు విధ్యుక్తముగఁ బెండ్లాడిన బ్రాహ్మణస్త్రీయందుఁబుట్టినవాఁడు బ్రాహ్మణుఁడా? యిఁకయజనాదిషట్కర్మలుగలవాఁడు బ్రాహ్మణుఁడా? బ్రహ్మజ్ఞాని బ్రాహ్మణుఁడా? ప్రకృతము బ్రాహ్మణులుగా వ్యవహరింపఁబడెడివారలలో సాక్షాత్తు బ్రహ్మముఖమునుండిపుట్టినవాఁడొక్కఁడును లేమిని బ్రహ్మముఖమునఁబొడమినవాఁడు బ్రాహ్మణుఁడనుట యసంగతము. ఇఁక బ్రాహ్మణునకు వివాహితయగుస్వవర్ణస్త్రీయందుఁగలిగినవాఁడు బ్రాహ్మణుఁడనుటకుఁ బ్రథమున బ్రాహ్మణత్వమును బ్రకృతుని బ్రాహ్మణత్వమును నొక్కటేయగుటచే నాత్మాశ్రయంబనుదోషమాపాదించుచున్నది. ఆత్మాశ్రయమునగా స్వజ్ఞానాధీనజ్ఞానవిషయత్వము. మఱియజనాదిషట్కర్మలుగలవాఁడు బ్రాహ్మణుఁడనియందమా షట్కర్మాచరణాధికార

ములేని యనుపనీతుఁడు బ్రాహ్మణుఁడుగా వ్యవహరింపఁబడక పోవలసివచ్చును. అనుపనీతుఁడు బ్రాహ్మణుఁడుగా వాడఁబడుట లోకానుభవమే కాక "గర్భాష్టమే బ్రాహ్మణముపనయీత" ఇత్యాదిస్మృతులయందును సుప్రసిద్ధము. ఇదియునుంగాక షట్కర్మాచరణమున బ్రాహ్మణత్వము వచ్చెడిచో షట్కర్మల నాచరించిన శూద్రాదులును బ్రాహ్మణశబ్దవాచ్యులగుదురు. ఇఁక బ్రహ్మజ్ఞాని బ్రాహ్మణుఁడనుటకు బ్రహ్మజ్ఞానులయిన జనకుఁడు మొదలగు క్షత్రియులుగూడ బ్రాహ్మణులే కావలసియుండెనుఁగదా - కావున బ్రాహ్మణశబ్దము జాతివాచకమెంతయుం గానేరదు. "బ్రాహ్మోజాతౌ" వను వ్యాకరణసూత్రమునకు వైయర్థ్యము సంభవించును గావున బ్రహ్మజ్ఞానమును మానసిక క్రియగా నొప్పుకొన్నను బ్రాహ్మణశబ్దము బ్రహ్మజ్ఞానరూప క్రియావాచియుం గాఁజాలదు. జాతివాచకము గానపుడు బ్రాహ్మియని కావలసియుండుఁ గాని బ్రాహ్మణుఁడని కావీలులేదు. అట్లు బ్రహ్మజ్ఞానముగలవాఁడు బ్రాహ్మణుఁడయి బ్రాహ్మణశబ్దము క్రియావాచియైనచో బ్రహ్మజ్ఞానులగు జనకాదిక్షత్రియులయందును బ్రాహ్మణవ్యవహారప్రసంగ ముండెనుండెను. ఇఁకనిప్పటినుండి బ్రహ్మజ్ఞానులను బ్రాహ్మణులుగా వ్యవహరింతమనుట కనాదివ్యవహారమునే గ్రహింపవలెను గాని యన్యము కాదు. మఱియు బ్రాహ్మణత్వము శుక్లాదిగుణములనంతర్భూతమయినది కాకునికి గుణవాచి కూడఁ గాదు. ఎవ్వరికిని బ్రాహ్మణుఁడని పేరుండనందున బ్రాహ్మణశబ్దము సంజ్ఞావాచియుం గాదని పెక్కండ్రు బుద్ధిమంతులు చేసెడిపూర్వపక్షములపయి బ్రాహ్మణశబ్దము జాతివాచియే కాని వేఱు కాదని నొక్కి పక్కాణించుచున్నవారము. "బ్రాహ్మోజాతౌ" వను పాణినీయ న్యాయమును "బ్రాహ్మణోస్యముఖమాసీ" త్తను శ్రుతియును నిందుకుఁ బ్రబలనిదానములు. ఈ "బ్రాహ్మణోస్యముఖమాసీ" త్తను శ్రుతియందును బ్రాహ్మణశబ్దము జాతివాచి కాదని చెప్పఁగూడదు. అట్లు జాతివాచి కానిచో వెంటనే "బాహూ రాజన్యః కృతః" "ఊరూ తదస్య యద్వైశ్యః" అని క్షత్రియవైశ్యజాతుల యుత్పత్తి చెప్పఁబడదు. ఐతే బ్రాహ్మణజాతి యేదియనిన బ్రాహ్మణునకు వివాహితయగు స్వవర్ణస్త్రీకిఁ గలిగిన కుమారునిదే కాని యితరము కాదు. మొదటి బ్రాహ్మణుఁడును నీలాటివాఁడయి ప్రవాహరూపముచే ననాదిసిద్ధముగ వర్తిల్లుచున్నందున నాత్మాశ్రయరూపదోషముగూడ నాపాదింపదు. ఇందుమీఁద నే కొందఱవివేకిశిఖామణులు వ్యాసశుకశౌనకఋష్యశృంగాదిమహామునులు బ్రాహ్మణులని వాపోవుచున్నారు. లోకాతిగప్రాభవులయి సర్వస్వాతంత్ర్యముక వహించి యేదియో యొకనిమిత్తమున శరీరపరిగ్రహాదికం బొనరించి దేహాన్యాత్రవిదులగు వ్యాసాదుల యోగాంతరీయచరిత్రమును మనముదాహరణముఁ దెచ్చుకొనుటకంటె వేఱొండుమూర్ఖత్వముండఁబోదు. అట్లు కులమునకు వారిం బోల్చుకొనిన నన్నిటికిని బోల్చుకొనవలసియుండును. సద్యోగర్భమునఁ దపస్సిద్ధులైకాని మృగాదిమనుష్యేతరయోనులయందుఁ గాని యయోనులయందుగాఁని జనించినవారలే క్షాత్త్రబ్రాహ్మణికము సంపాదింపఁజూచువారలయందుండిన నా వ్యాసాదులతో సరిపోల్చుకొనవచ్చును. వ్యాసులు క్షత్రియుఁడగు నుపరిచర

వసు మహారాజుతేజంబుచే మత్స్యగర్భమున జనియించి యోజనగంధినాఁబడి దాశరా
జుచేఁ బెంపఁబడుచు నావగడపెడి సత్యవతి సద్యోగర్భమున వేదవిభాగపురస్సరంబుగ
జగదుద్ధారంబొనరింప నవతరించిన శ్రీమహావిష్ణువుకాని వేఱుకాదు.
ఓసవంక లెన్నియైనది తెలియని తిష్ఠన్మాత్రులందఱును వ్యాసులయుత్పత్తి హేయమన్న
ట్లు ప్రలపించుచుందురు. ఎన్నిసంవత్సరములో మైథునముఁజేయఁజేయ యోనినిఁబడి
నవమాసములపర్యంతము గర్భనరకమనుభవించి భూమికివచ్చి బహువత్సరములకు రెండు
మూడు తోట్రిమొట్టికూఁతలు నేర్చుకొనిన వైధవేయులు గ్రుడ్డువచ్చి పిల్లను వెక్కిరించిన
రీతి వ్యాసులపై నాడిపోసికొనిన నామహానుభావుని యనూనప్రభావమున కేమిలోటు
గలుగును. స్నానసమయమునఁగలిగిన యాకస్మాన్మోహమునస్ఖలితమై సరఃపతితమగువి
భాండకమునివీర్యముం బానము సేసినలేడికి లేడిపిల్లయే పుట్టక ఋష్యశృంగుఁడేలపుట్టవలె.
మిత్రావరుణులు గంధర్వమిథునదర్శనముచేఁ స్ఖలితమైన స్వవీర్యమును గలశమునునుంచిన
మాత్రమున నందు మహాతపశ్శాలులగు వసిష్ఠాగస్త్యులు జనింపవలెనా? స్వతంత్రులుగా
నిచో వీరియుత్పత్తులీరీతివిచిత్రకరములై యుండవు. ఏవిషయమునఁగూడవీరిందులదూఁగని
సామాన్యులువీరిజన్మలిట్టివగుటసంకరులనియుఁబ్రకృతము గౌరవభాజనులగు బ్రాహ్మణులేత
ద్గోత్రజులగుటవారుగూడనట్టివారేయనియు వాపోయినఁబోవనిండు! వీరిజననాదులిట్టియాశ్చ
ర్యకరములైనవియగుటచే వీరుమహాత్ములైతే నగుదురుగాక, బ్రాహ్మణులుమాత్రముకా
నేరరని కొందఱభిప్రాయపడుదురేమొ - బ్రహ్మబీజసంభూతులును బ్రాహ్మణునిచేవిధివత్తు
గానుపనయనాదివిధులచే సంస్కరింపఁబడినవారలును నీశ్వరానుగ్రహము సంపూర్ణము
గాఁబడసినవారలునునగుటవలనవారు బ్రాహ్మణులగుటకించుకంతయు సంశయముండదు
ప్రకృతము బ్రాహ్మణత్వమునకాసించెడిబ్రాహ్మణేతరు లొకవేళ మేమును బ్రాహ్మణబీ
ప్రభవులమేయనియనుకొన్నను చౌర్యమునునుదయించియుందురుగాని ప్రత్యక్షముగా ను
యించుటకు నన్యవర్ణస్త్రీవివాహములేని యీకలికాలమున సంభవింపదు. అట్టికులటా
పుత్రులకు బ్రాహ్మణులుబహిరంగముగా నుపనయనాదిసంస్కారములఁ జేయఁజాలరను
టకునిస్సంశయము. ఇట్టిబ్రాహ్మణేతరులకు వేదములందుఁ జెప్పఁబడియున్నదని యజ
నాదికర్మలఁజేయింపఁజూచుట యయ్యవారినిజేయఁబోయినఁ గోఁతియైనచందముకాని
వేఱుకాదు. వర్ణచతుష్టయమునకుఁగూడ యజనాధికారమున్నదని వేదములే చెప్పినచోఁ
దద్విభజనకర్తయగు వ్యాసులతండ్రి పరాశరులు శ్లో॥ కపిలాక్షీరపానేన బ్రాహ్మణీ
సంగమేనచ। వేదాక్షరవిచారేణ శూద్రశ్చండాలతాం వ్రజేత్, అని యేలచెప్పియుండును.
శ్లో॥ కృతేతుమానవాధర్మాస్త్రేతాయాం గౌతమస్మృతాః। ద్వాపరే శంఖలిఖితాః
కలౌపారాశరాస్మృతాః, అని యున్నందునఁ గలియుగంబునకుఁ బరాశరస్మృతి
ముఖ్యప్రమాణమైయున్నది. శ్లో॥ ధర్మంజిజ్ఞాసమానానాం ప్రమాణం ప్రథమం శ్రుతిః।
ద్వితీయం ధర్మశాస్త్రంచ తృతీయం లోకసంగ్రహః॥ అను భారతవచనానుసరణిని ధర్మ
శాస్త్రములు ద్వితీయప్రమాణములై యున్నవి. ఈ భారతాదులలోఁ దమకనుకూలము

లగుస్థలములు ప్రమాణములుగా గ్రహించినపుడు సర్వమును గ్రహింపవలసియేయుండును గావున నందుకు బద్ధులముయే యుండవలయునుగదా. యుగాంతరీయపు రూపనిష్ఠమగు బ్రాహ్మణత్వమే కలియుగమందుఁగూడ నాశ్రయింపఁదగు ననుటకు నప్పటి ధర్మములకును నిప్పటిధర్మములకును జాలభేదముగనుపట్టెడు, పూర్వయుగముల గురుదారగమన గోవధవిధవోద్వాహాదులు ధర్మములై యున్నవి. కలియుగమందవి సుతరామధర్మములు ప్రకృతము బ్రాహ్మణబీజముచే శూద్రాదియోనులయందుఁబుట్టినవాఁడెవఁడును బ్రాహ్మణుఁడుగా వ్యవహరింపఁబడుటలేదు. బ్రాహ్మణ క్షత్రియాదిజాతులు వ్యవహారాశ్రయములుగదా. పరమార్థముతోఁజూచిన ద్వైతమే యవసరములేక యిప్పటి మనవ్యవహారికుల యభిప్రాయముచొప్పున నగ్రజులు నంత్యజులు నేకమయియేయుండనగును గావునఁ గలియుగమున బ్రాహ్మణునకు వివాహితస్త్రీయందుఁ గలిగినవాఁడే బ్రాహ్మణుడు. వాఁడే షట్కర్మాచరణ యోగ్యుఁడనుట సిద్ధము. శ్లో॥ జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః। వేదపాఠేన విప్రస్స్యాద్బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణః॥ అనుస్మరణమున బ్రాహ్మణునకు వివాహితయగు బ్రాహ్మణియం దుదయించినవాఁడు శూద్రుఁడు కాని బ్రాహ్మణుఁడుకాడని కొందఱుబుద్ధిమంతులుచ్చరింతురు. ఐతే వారివాదము సమస్తమనుజులును జన్మచే శూద్రులనియో లేక కొందఱనియో? సమస్తమనుజులును జన్మచే శూద్రులనినఁ జండాలులుగూడ శూద్రులుకావలసివచ్చును. లేక కొందఱే శూద్రులనియనినచో వారిలో శూద్రస్త్రీకిజన్మించినవారే శూద్రులా? లేక క్షత్రియాదిస్త్రీలయందుఁగలిగినవారుకూడనా? శూద్రస్త్రీకిజన్మించినవారనుట్టుకే శూద్రులైన బ్రాహ్మణస్త్రీకిజన్మించినవారు కానేకారు. లేక క్షత్రియాదిస్త్రీలకుఁగలిగినవారుశూద్రులన్నఁ బ్రకృతవ్యవహారమునకు విరోధమువాటిల్లును. శూద్రాపుత్రుఁడు ప్రథమముశూద్రుఁడే ఐను బ్రహ్మజ్ఞానసంపాదనానంతరము బ్రాహ్మణుఁడగునని యనఁజెల్లదు. శూద్రాపుత్రుఁడు కర్మచే ద్విజుఁడై వేదపాఠముచే విప్రుఁడయ్యెడిచో బ్రహ్మజ్ఞానముచే బ్రాహ్మణుఁడుగూడ నగును గాని యట్లెక్కడను గనఁబడుటలేదు. ఇఁక బ్రాహ్మణస్త్రీకుదయించినవాఁడే కర్మశూన్యుఁడగుటవలన జన్మచే శూద్రుఁడు అనఁగా శూద్రసముండును నాశూద్రసముఁడే కర్మాధికారముగలిగినపుడు ద్విజుండును నట్టిద్విజుఁడే వేదపాఠానంతరము విప్రుండును నావిప్రుఁడే జ్ఞానానంతరము బ్రాహ్మణుండును నని బ్రహ్మజ్ఞానప్రయుక్తమగు బ్రాహ్మణత్వముగూడ ద్విజత్వవిప్రత్వములవలె బ్రాహ్మణికిజనించిన బ్రాహ్మణునకేకాని యన్యునకుఁగాదని యెఱుఁగునది. బ్రాహ్మణస్త్రీకి బ్రాహ్మణునివలనఁగలిగినవాఁడే బ్రాహ్మణుఁడగుచుండఁగా మరలనతనికి బ్రహ్మజ్ఞానముచే బ్రాహ్మణత్వము పిష్టపేషణమువలె విరుద్ధమైయున్నదనికూడ నాక్షేపింపవలసినయంశమే. అందుకు బ్రహ్మశబ్దము పుంలింగమనియు నపుంసకలింగమనియు ద్వివిధమైయున్నయది. అందొక బ్రాహ్మణశబ్దము జాతివివక్షకై చతుర్ముఖవాచకమగు పుంలింగబ్రహ్మశబ్దమువలన నిష్పన్నమైనది. రెండవది జ్ఞానవివక్షకై పరబ్రహ్మవాచకమగునపుంసకలింగబ్రహ్మశ

బ్దమువలననిష్పన్నమైనది, బ్రాహ్మోఽజాతావనుసూత్రముయొక్క ప్రవృత్తి పుంలింగబ్రహ్మశబ్దమునకే గ్రహించినందున నీనపుంసకలింగబ్రహ్మశబ్దమునం దనవసరము. అదియును శ్లో॥ తావాన్ వేదేషుసర్వేషుబ్రాహ్మణస్యవిజానతః, అని గీతాభాష్యమున శ్రీశంకరాచార్యులు బ్రాహ్మణుఁడనఁగా సన్యాసియనిప్రదర్శించిరి. విద్వాంసునకే సన్యాసాధికారమున్నందునను సన్యసించినవాఁడే బ్రహ్మజ్ఞానియగుటవలనను బ్రాహ్మణుఁడనఁగా బ్రహ్మజ్ఞానియనియు బ్రహ్మజ్ఞానియనఁగా సన్యాసియనియు నర్థముం జెప్పనగు. బ్రాహ్మణోనిర్వేదమాయాత్ అను శ్రుతియందు బ్రాహ్మణునకే సన్యాసాధికారమున్నందున క్షత్రియాదులు సన్యసించి బ్రహ్మజ్ఞానులై బ్రాహ్మణత్వముం బడయ వీలులేదు కావున జాతిచేనెవఁడు బ్రాహ్మణుఁడో వాఁడే కర్మాచరణాదికముచే ద్విజత్వాదికముల్ సంపాదించి జ్ఞానముచేఁగూడ బ్రాహ్మణుఁడగుచున్నాఁడుకాని యన్యుఁడుకాఁడని పిష్టపేషణవిరోధము పరిహరణీయము. శూద్రాదులకుఁగూడ జ్ఞానముచే బ్రాహ్మణత్వలాభముకానేరదు. వజ్రసూచ్యుపనిషత్తు క్రియావాచియగు బ్రాహ్మణశబ్దముం గ్రహించి బ్రాహ్మణత్వము జాతికాదని చెప్పినదికాని జాతివాచకముగు బ్రాహ్మణశబ్దముం గ్రహించి కాదు. అట్లయినచో శ్రుతిస్మృత్యాదిబహువిరోధముచే వజ్రసూచ్యుపనిషత్తునకప్రామాణ్యప్రసంగమువచ్చును. వేదవిద్బ్రాహ్మణోవసంతి బ్రాహ్మణోస్యముఖమాసీత్. బ్రాహ్మణోనిర్వేదమాయాత్. ఇత్యాదిశ్రుతులును గర్భాష్టమే బ్రాహ్మణముపనయీత-బ్రాహ్మణస్యధనం భైక్ష్యం బ్రాహ్మణక్షత్రియ విశాంస్వభావప్రభవైర్గుణైః-ఇత్యాది స్మృతులును పురాణములును నిక్కడ ననుసంధేయములు బ్రాహ్మణుఁడనియు క్షత్రియుఁడనియు వైశ్యుఁడనియు శూద్రుఁడనియు నిత్యాదిసర్వజనవ్యవహారము ప్రత్యక్షమే-క్షత్రియాదిశబ్దములవలె జాతివాచియగు బ్రాహ్మణశబ్దము సర్వలోకవిదితము. జ్ఞానవాచియగు బ్రాహ్మణశబ్దము విద్వద్వ్యవహారమాత్రగోచరము గాని సార్వజనీనము కాదని సర్వముల్ సమంజసము.

ఈ బ్రాహ్మణత్వవిషయమైన భారతీయముగు గాథయొక్కఁ డిక్కడ వక్కాణింతుము.

భారతము-అనుశాసనికపర్వము.

—:0:—

కం॥ అనినఁ బితామహుఁగని నృ|పజనపతి బ్రాహ్మణ్యమునలజాతులమాటల్| జనియించినవానికిదోరఁ| గొనునోకో యతివిమలకర్మగుణయోగములన్॥ వ॥ అనియడిగిన నతం డతనికిట్లనియె॥ తే॥ బ్రాహ్మణత్వంబు కడుదుర్లభం బనేక|జన్మములఁబొంది తిరుగంగసంభవించునపుడుగనునది, యున్నతమైనయుప్ప|దంబు, వినుమెఱిఁగించెద దాని తెఱఁగు॥ వ॥ అది ఇంద్రమతంగసంవాదంబను నితిహాసంబు కర్ణించిన నెఱుంగనగుం గావున నక్కథయుపన్యసించెద. నొక్క విప్రునికొడుకు మతంగుండనువాఁడు యజ్ఞార్థంబైన పనికిఁ దండ్రిపనుపునం బోయిపోయి. క॥ నదమునఁ బెలుచన నొకగా|డిదకొదమం గోల

గొనియడిచె నడిచిన నొవ్వొదవి తనతల్లిజేరఁగ। నరిగి తన్నిత్తఁడడిచెనని చెప్పుటయుఁ
వ॥ ఆగార్ధభి తనకొడుకుతో వీఁడు చండాలుండు ప్రచండస్వభావుండు గావుండు నేయనిఁ బూర్వజన్మకర్మవిశేషంబునఁ దిర్యగ్జాతిభాషావిదుండగుట నవ్విప్రపుత్త్రుం డప్పలుకులు విని యిది దూషణంబు గాదు, నిరూపణాలాపంబైయున్నది. యెటుగావున మాలతనంబు గలుగ నేర్చునని నిశ్చయించి యగ్గాడిదకడకుం బోయి క॥ తనకుం జండాలత। వచ్చినకారణము డిగి దానిచేతం గం దర్పుని చెద్ది మంగలికిని నిజ। జనకునిఁ బొందగుటవిని విషాదము తోడన్॥ వ॥ తన పోయెడు పనికిం బోక మరలి సదనంబునకుం జని జనకునికత్తెఱంగెల్ల నెఱింగించి యాతనితో శూద్రబీజంబున బ్రాహ్మణియందు జన్మించినవాఁడు చండాలుండగుటకు సందియంబేమి గార్ధభి శాపజాతగా నూపు నది యున్నరూపపలికె, బ్రాహ్మణ్యంబు తపంబున సంపాదించెదం గాక యని పల్కి వీడ్కొని వనంబునకుం బోయి క॥ పరమతపమాచరింపఁగ। సురపతి వొడచూపి యడుగు సువ్రత నీకున్। వరమిచ్చెదనని నధరా। మరత్వమిమ్మనియె నతఁడు మదిముద మొదవన్ చ॥ అనవుడు బ్రాహ్మణత్వము మహత్త్వమెఱుంగవె యన్యజాతికందునెయది, యొండు వేఁడు మదిఁదోఁచిన మేలనియెన్ బలారి, వాఁడనితరసాధ్యమైన తపస్స్థలితంబుగఁ జేయుచుండెదన్, జనుము మహాత్మ నీవనిన సస్మితుండై యాతఁడగె నేగినన్॥ వ॥ మతంగుండేకపాదంబున నూఱేండ్లు తపంబు చేసిన నింద్రుండు క్రమ్మరవచ్చి తే॥ ఏను వలదని చెప్పినమానవెట్లు। పరమ దుర్లభపదమాసపడికరంబు మేలితపమాచరించితే చండాలుఁడిట్టి। దానసశియించు నిదినీకుఁదగదు విడువు వ॥ విశ్వామిత్త్రుండు తపంబునకుఁ బదివాడుంగులుచేసి చండాలుండు శూద్రుండగు నూఱుమడుంగులు చేసి శూద్రుండు వైశ్యుఁడగు, వేయిమడుంగులాచరించి వైశ్యుండు క్షత్త్రియుండగు నప్పుణ్యాచరంబునకుఁ బది వేలుమడుంగులు నిర్వర్తించి క్షత్త్రియుండుడు బ్రాహ్మణుండగు నానియమంబునకు లక్షమడుంగులు సల్పి శమదమసత్యాహింసల సమాత్సర్యంబున నార్యబ్రాహ్మణహృదయంబులు సదయంబులుగావించి దుర్బ్రాహ్మణుండు సద్బ్రాహ్మణుండగు నిట్లు బ్రాహ్మణ్యం బలఁతులంబడయవచ్చునే? పడసియు నది చెడకుండ నడుపశక్యంబగునే, యనేకజన్మంబుల నొకప్పుడు బ్రాహ్మణజన్మంబు నొందియుఁ గొందఱు ధనవాంఛావిషయలౌల్యాదులం దదాచారంబుదిగ విడిచి చెడుదురిట్టిమహాపదంబుగోరి నిన్ను నీవయేలవినాశంబునొందించుకొనియెదవు, నీతపోనిష్ఠ చాలించి తగునదియొక్క వరంబు వేఁడుమనియె ననినఁ దూరకున్న నాఖండలుండరిగె వెండియు క॥ అంగుష్ఠమొకటి మోపి మ। తంగుఁడు నూఱేండ్లు చేసెఁ దపము నియతిమై, నంగములో నస్థులతో। సంగతముగఁ గోఁచ వెక్కసముగా నరముల్॥ ఆ॥ ఇట్లు చేసి శక్తియెల్లను గడచన్న। నతను నేలవ్రాలె నతిరయమున వచ్చి యమరఁ బట్టి వాసవుఁడక్కట। నీకు జెప్పనయ్య నెమ్మినేన॥ వ॥ క్షత్త్రియాదులచేతం బట్టువడని బ్రాహ్మణ్యంబసాధ్యంబు, బ్రాహ్మణ్యంబను శార్దూలంబుతోడి మేలంబు దక్కుము, నీకు నొక్కవరంబిచ్చెదఁ గైకొనుమని పల్కుటయు నతండొడఁబడినఁ బరమానందంబున ఆ॥ చండదేవుఁడనఁ బ్రశస్తి

వహించి సు। స్త్రీలుపూజనంబు సేయఁ గామరూపధారియై నిరూపింపవిహగభా। వంబు గల్గి పరిమదవర్తిఁ గుము॥ క॥ అనివరమిచ్చి సహస్రాంశుఁడు। చనియె ననిని యజాతశతృుఁడు గాంగేయునితో బ్రాహ్మణ్యము నెఱ। జనములకుం బొందఁగా నశక్యంబనెన్॥

క॥ చిత్తూరిజిల్లాతీర్పను, ఐత్రముఁ గలిగినట్టి బూతులవాఁతల్
దత్తోత్తరములు కాఁబడె, నుత్తాతాళికపుంగ్రోధమాహాత్మ్యమునన్

చ॥ ప్రకటన చేసిపోఁటు ప్రపవమంబునఁ గల్గినట్టి మా
మకరుష కొంత శాంతిలిన మానసము దాలిచి పారకాళి కు
తుకమొనరింపఁ గ్రంథముల కొఁడని వేపరునప్పుచుండుడున్
గకవికలేమిలేక యొకకైవడి నేగెను మూఁడువత్సరాల్॥ 236

* గద్య *

ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్ష సంప్రాప్త కవితాసాహిత్య
నిధాన హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబి
కా తనూభవ గర్భశుక్తిముక్తాయమాన విద్వత్సభా
విస్మృతావధానవిధాన జానపాటి పట్టాభి
రామాభిధాన విలిఖితంబగు
స్వర్ణకారవ్యవహారంబు నందుఁ
బ్రథమభాగము.

ప్రధానపోషకులు

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్షస్వాములవారు.
2 శ్రీ రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహాదరు
కుమార జమీందారుగారు గంపలగూడెం

పోషకులు.

1 శ్రీ రాజా నారయప్పారావు సింహాద్ర్యప్పారావు బహాదరు
జమీందారులు, నూజివీడు.
2 అల్లాడి లక్ష్మ[illegible]రావుగారు కరణము జాగిపల్లి
3 రామసింగుగారు నెల్లుట్ల షాపురపు సంస్థానము మానేజరు నెల్లుట్ల
4 రంగావఝ్ఝుల హనుమయ్యగారు జిల్లాకోర్టువకీలు గుంటూరు
5 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు మక్తాదారు చోల్లేరు
6 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి

సహాయులు.

1 అన్నమురాజు సుబ్బారావుగారు నండూరు.
2 నండూరు నరసింహారావుగారు, కరణం, నండూరు.
3 నైషధము సీతాకాంతముగారు మోరంపూడి.
4 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి
5 బాకరాజు దేశముఖుగారు, యాడవరము.
6 కుప్పా శంకరశాస్త్రిగారు, చివలూరు.
7 హేజీబు వెంకటరామారావుగారు వకీలు సిరిసిల్ల.
8 నారసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద.
9 పిరాట్ల సీతాకాంతముగారు, చింతపల్లి.
10 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.
11 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
12 వెలుగూరి పిచ్చయ్యగారు, కొదమగుండ్ల.
13 తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.
14 గొల్లపూడి వేంకటసుబ్బారావుగారు, వాల్కార్టుబ్రదర్సు, కంపెని.
15 దెందుకూరి బ్రహ్మందీక్షితులుగారు గుంటూరు.
16 టెకుమళ్ల గోపాలరావుగారు, కరణం, అమీదీపురం.

అభినవసరస్వతీ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు—

1	అళ్ళయాచార్యవిజయము	... ...	రు. 0	4	0
2	కరిణీకోద్ధారిణి	... ...	0	4	0
3	వాసంతికాపరిణయము	} ఇవి నాటకములు.	0	4	0
4	కంసవధము	}	0	8	0
5	చమత్కారమంజరి	... ...	0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర	.. ...	0	2	0
7	నీతిగీతలు (సుమతిశతకమునకు సంస్కృతము)		0	2	0
8	వత్సల నీతిశతకము	... ...	0	1	6
9	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము	... ...	0	2	0
10	అత్యద్భుతవిమర్శనము	... ...	0	5	0
11	నర్సరావుపేట శతావధానము (తిరుపతి వేంకటీయము)		0	3	(
12	లక్ష్మీవిలాసము	... ...	0	4	0
1?	చిత్తూరుజిల్లా తీర్పువిమర్శనము	...	0	4	0
14	పశ్యాంపుశ్యాం	... ...	0	2	0
15	సంగదోషము	... ...	0	3	(
16	పశ్వశబ్దవిచారము	... ...	0	3	(
17	వీరభాగవతము	... ...	1	4	(
18	పుళిందావివాహము	... ...	0	4	(
19	గురిగింజ	... ...	0	1	(
20	గుంటూరుసీమ, తిరుపతివేంకటీయము	...	1	0	
21	వేమవరాగ్రహారశతావధానము	...	0	12	
22	పిష్టపేషణము	... ...	0	1	
23	వ్యాసనిష్కాసనము	... ...	0	1	